www.peoplesnews.in

పీపుల్స్ న్యూస్

హైదరాబాద్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 178 ఆదివారం, నవంబర్ 15, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

తెలంగాణ కాంగ్రెస్ పగ్గాలు

బీఎం సందీప్‌కు...

మీనాక్షి నటరాజన్ స్థానంలో నియామకం

తక్షణమే అమల్లోకి వచ్చిన నిర్ణయం







న్యాయంతోనే సమాజంలో సమానత్వం సాధ్యం

- రాజ్యాంగ విలువల పరిరక్షణకు న్యాయవాదులు కృషి చేయాలి: మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

పోరాట పటిమలో తెలంగాణ గ్రేహౌండ్స్

● అంతర్గత భద్రతలో ప్రత్యేక గుర్తింపు.. శిక్షణ, పోరాట నైపుణ్యాల్లో దేశానికే ఆదర్శం ● గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలను మరింత బలోపేతం చేయాలి: డీజీపీ సీవీ ఆనంద్



గిగ్ కార్మికుల సంక్షేమానికి భరోసా



● రూ.5 లక్షల ప్రమాద బీమా, రూ.10 లక్షల ఆరోగ్య బీమా.. ప్రతి డెలివరీపై 1 శాతం సంక్షేమ నిధికి జమ ● గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకం ప్రారంభోత్సవంలో రాహుల్ గాంధీ



పెట్టుబడులకు తెలంగాణలో భరోసా

పాలసీల్లో మార్పులు లేవు.. పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

ఆస్పత్రుల నిర్మాణానికి రూ.12 వేల కోట్లు ఖర్చు: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,నవంబర్14 : తెలంగాణలో పెట్టుబడిదారుల పట్ల ఎలాంటి వివక్ష లేదని, పారిశ్రామిక విధానాల్లోనూ ఎటువంటి గందరగోళం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నామని, ధైర్యంగా పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలకు మిగతా2లో...

తెలంగాణ అభివృద్ధికి చేయూతనివ్వండి

● పెట్టుబడులు, ఆవిష్కరణలకు ప్రపంచవ్యాప్తంగా ప్రచారం కల్పించాలి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్ 14 : తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఆవిష్కరణలు, అంతర్జాతీయ భాగస్వామ్య అవకాశాలను ప్రపంచ దేశాలకు పరిచయం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అంతర్జాతీయ ప్రతినిధులకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన భారత్ సమ్మిట్-2.0లో పాల్గొన్న ప్రతినిధులంతా తమ తమ దేశాలకు తిరిగి వెళ్లిన తర్వాత తెలంగాణకు రాయబారులుగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్రంలో మిగతా2లో...



ముగ్గురు ఎమ్మెల్సీలకు ఘన వీడ్కోలు

- ప్రజాసేవలో వారి పాత్ర అభినందనీయం: మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

సమానత్వ సమాజానికి సంస్కృతే పునాది

● మానవీయ విలువల పరిరక్షణకు పిలుపు ● మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్,నవంబర్ 14 : శాంతియుత, సమానత్వ సమాజ నిర్మాణానికి సంస్కృతి, మానవీయ విలువలే పునాదిగా నిలుస్తాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సమాజంలో ఘర్షణలకు బదులుగా చర్చలు, హింసకు బదులుగా అహింసా మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం, సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన భారత్ సమ్మిట్-2026లో 'తెలంగాణ రైజింగ్ సంస్కృతి, సమాజం' అంశంపై జరిగిన చర్చలో మంత్రి మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, ఘర్షణలు, వివక్ష కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు మిగతా2లో...

సామాజిక న్యాయంతోనే తెలంగాణ ప్రగతి

● ప్రపంచంతో అనుసంధానమవుతూనే ప్రజల ఆత్మగౌరవానికి పెద్దపీట ● 'అవర్ వరల్డ్ ఇన్‌స్టిట్యూట్'ను గ్లోబల్ థింక్‌ట్యాంక్‌గా తీర్చిదిద్దుతాం ● భారత్ సమ్మిట్ ముగింపు వేడుకల్లో మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్,నవంబర్ 14 : ప్రపంచంతో అనుసంధానమవుతూనే సామాజిక న్యాయానికి కట్టుబడి ఉండొచ్చని, అభివృద్ధి, సంక్షేమం, ప్రజల ఆత్మగౌరవం కలిసే ముందుకు సాగవచ్చని తెలంగాణ రాష్ట్రం నిరూపిస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. అంతర్జాతీయ అంశాలపై పరిశోధన, విధానపరమైన చర్చలు, ప్రపంచ సమస్యలకు పరిష్కార మార్గాల అన్వేషణకు 'అవర్ వరల్డ్ ఇన్‌స్టిట్యూట్'ను శక్తిమంతమైన అంతర్జాతీయ ఆలోచనా వేదికగా తీర్చిదిద్దుతామని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో నిర్వహించిన 'భారత్ సమ్మిట్-2026' ముగింపు వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. మిగతా2లో...

విలక్షణ నటుడు గిరిబాబు కన్నుమూత

- 600కుపైగా చిత్రాల్లో నటన.. సినీ ప్రముఖుల నివాళులు



గిగ్ కార్మికుల సంక్షేమానికి భరోసా

హైదరాబాద్,నవంబర్ 14 :
గిగ్ కార్మికులకు భద్రత, సామాజిక రక్షణ కల్పించడంతో పాటు వారిని ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. గిగ్ కార్మికులను వెట్టి చాకిరీ చేసే కూలీలుగా మార్చాలనేది బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలమని విమర్శించారు. కార్మికుల శ్రమ ఫలితాలు అంబానీ, అదానీ వంటి పారిశ్రామికవేత్తలకు, ఉబర్, ఓలా వంటి సంస్థలకు దక్కాలని బీజేపీ కోరుకుంటోందని ఆరోపించారు. గిగ్ కార్మికులు దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది, ఆధారమని, వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకం ప్రారంభోత్సవ సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. 21వ శతాబ్దం డేటా శతాబ్దమని, ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థలు డేటా ఆధారంగానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. అయితే దేశంలోని గిగ్ కార్మికులకు తమ పనికి సంబంధించిన సమాచారం అందుబాటులో ఉండటం లేదన్నారు. తాము ఎన్ని పనులు చేశాం, ఎన్ని డెలివరీలు పూర్తి చేశాం, ఎంత సమయం వెచ్చించాం, ఎంత ఆదాయం వచ్చింది అనే వివరాలను తెలుసుకునే అవకాశం గతంలో లేదని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ద్వారా గిగ్ కార్మికులకు తమ డేటాపై హక్కు లభిస్తుందని తెలిపారు.
వారు చేసిన పనులు, పూర్తి చేసిన రైడ్లు, డెలివరీలు, ప్రతి లావాదేవీకి జమ అయిన మొత్తం వివరాలు వారి మొబైల్ ఫోన్లలో అందుబాటులో ఉంటాయని చెప్పారు. దీంతో కార్మికులు తమ పని, ఆదాయానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని స్వయంగా పరిశీలించుకోవచ్చని వివరించారు.
గతంలో ఇచ్చిన హామీ మేరకు గిగ్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాహుల్ గాంధీ తెలిపారు. కార్మికులు పని మధ్యలో విశ్రాంతి తీసుకునేందుకు వైఫై సౌకర్యంతో కూడిన ప్రత్యేక విశ్రాంతి కేంద్రాలు (రెస్ట్ జోన్లు) ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని అన్ని నగరాల్లో వీటిని నిర్మించనున్నట్లు చెప్పారు. ప్రతి గిగ్ కార్మికుడికి రూ.5 లక్షల ప్రమాద బీమా, రూ.10 లక్షల ఆరోగ్య బీమా కల్పించనున్నట్లు ప్రకటించారు.
గిగ్ కార్మికులకు దీర్ఘకాలిక సామాజిక భద్రత కల్పించే ఉద్దేశంతో ప్రతి డెలివరీపై ఒక శాతం మొత్తాన్ని వారి సంక్షేమ నిధికి జమ చేయనున్నట్లు తెలిపారు. ఆయా కంపెనీలు ప్రతి లావాదేవీపై ఈ మొత్తాన్ని తెలంగాణ గిగ్ వర్కర్స్ బోర్డులో జమ చేయాల్సి ఉంటుందని, అనంతరం బోర్డు ద్వారా ఆ నిధులు నేరుగా కార్మికుల బ్యాంకు ఖాతాలకు చేరుతాయని వివరించారు.అంతకుముందు శిల్పారామం నుంచి జయభేరి గ్రౌండ్ వరకు గిగ్ కార్మికులతో కలిసి రాహుల్ గాంధీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు, ఏఐసీసీ నాయకులు పాల్గొన్నారు.

పెట్టుబడులకు తెలంగాణలో భరోసా

(మొదటి పేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. పెట్టుబడులకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చారు.శనివారం హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణలో పబ్లిక్ హెల్త్ సైన్సెస్ సంస్థ (పీహెచ్ఎఫ్ఐ) క్యాంపస్ నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పీవీ నరసింహారావు ప్రారంభించిన ఆర్థిక సంస్కరణల విధానాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. చంద్రబాబు, వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ ప్రభుత్వాలు తీసుకొచ్చిన పారిశ్రామిక విధానాలను కూడా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. అనుమతులు, భూములు, నీరు వంటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు రూపొందించామని పేర్కొన్నారు.2034 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు. ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానిస్తున్నామని, డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు, అంతర్జాతీయ గుర్తింపు రావడంలో ఐఎస్‌బీ, నల్సార్ వంటి విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని సీఎం అన్నారు. పేదలకు అత్యాధునిక వైద్యం అందించేందుకు టిమ్స్ ఆస్పత్రులతోపాటు గోషామహల్‌లో ఉస్మానియా ఆస్పత్రిని కొత్తగా నిర్మిస్తున్నామని తెలిపారు. వీటి నిర్మాణానికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలు తమ శాఖలను ప్రారంభిస్తున్నాయని, స్థానిక విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య ఇక్కడే అందుబాటులోకి వస్తోందని పేర్కొన్నారు. పీహెచ్ఎఫ్ఐ క్యాంపస్ కూడా హైదరాబాద్‌కు మరింత గుర్తింపు తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ముగ్గురు ఎమ్మెల్సీలకు ఘన వీడ్కోలు

హైదరాబాద్,నవంబర్ 14 : తెలంగాణ శాసన మండలిలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కొనసాగిన గోరేటి వెంకన్న, బస్వరాజ్ సారయ్య, బొగ్గారపు దయానంద్‌ల పదవీకాలం ముగిసింది. ఈ సందర్భంగా శనివారం అసెంబ్లీ కౌన్సిల్ హాల్‌లో వారికి ఘనంగా సన్మానం నిర్వహించారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి తదితరులు పాల్గొని అభినందించారు.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. ఇది వీడ్కోలు సమావేశం కాదని, జ్ఞాపకాలను గుర్తుచేసుకునే సమావేశమని అన్నారు.
పదవులు శాశ్వతం కాకపోయినా ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్సీలుగా వారు మాట్లాడిన ప్రతి మాట ప్రజల గొంతుకగా మారిందని, లేవనెత్తిన అంశాలు ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడ్డా యని కొనియాడారు.
మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గోరేటి వెంకన్న, బస్వరాజ్ సారయ్య, దయానంద్ శాసన మండలిలో ప్రజా సమస్యలపై గళం వినిపిస్తూ బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులుగా రాణించారని ప్రశంసించారు. వారు ఎమ్మెల్సీ పదవుల నుంచి మాత్రమే విరమిం చుకున్నారని, ప్రజాసేవ నుంచి కాదని అన్నారు.చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ముగ్గురు ఎమ్మెల్సీలు మండలిలో గౌరవప్రదంగా, హుందాగా వ్యవహరించారని, ప్రభుత్వానికి విలువైన సలహాలు, సూచనలు అందించా రని తెలిపారు. భావితరాల ప్రజా ప్రతినిధులకు మార్గదర్శకులుగా నిలిచారని పేర్కొ న్నారు. ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్, ఎమ్మెల్సీలు వాణీదేవి, కోటిరెడ్డి, అంజిరెడ్డి, దేశవతి శ్రీనివాస్, ఏవీఎన్ రెడ్డి, భానుప్రసాద్ రావు పాల్గొన్నారు.

పోరాట పటిమలో తెలంగాణ గ్రేహౌండ్స్

అంతర్గత భద్రతలో ప్రత్యేక గుర్తింపు.. శిక్షణ, పోరాట నైపుణ్యాల్లో దేశానికే ఆదర్శం

గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలను మరింత బలోపేతం చేయాలి: డీజీపీ సీవీ ఆనంద్



హైదరాబాద్,నవంబర్ 14 : తెలంగాణ గ్రేహౌండ్స్ దేశంలోని ఇతర రాష్ట్రాల ప్రత్యేక పోలీసు బలగాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. అంతర్గత భద్రత పరిరక్షణలో గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ప్రత్యేక శిక్షణ, క్రమశిక్షణ, ఆధునిక పోరాట నైపుణ్యాలతో ఈ బలగాలు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందాయని తెలిపారు. గ్రేహౌండ్స్ పనితీరు, శిక్షణ విధానాలు దేశంలోని ఇతర రాష్ట్రాలు ప్రత్యేక పోలీసు విభాగాలను ఏర్పాటు చేసుకోవడానికి స్ఫూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు.రాజేంద్రనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్పీఎస్ ఓఓడీఏ షూట్ హౌస్‌ను శనివారం డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1980వ దశకం నుంచి మావోయిస్టు కార్యకలాపాలను ఎదుర్కోవడంలో గ్రేహౌండ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని గుర్తుచేశారు. అటవీ ప్రాంతాల్లో క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రత్యేక కార్యాచరణ నైపుణ్యాలతో విధులు నిర్వహిస్తున్నాయని చెప్పారు. భద్రతా సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు సిబ్బందికి నిరంతరం శిక్షణ అందించాలని అధికారులకు సూచించారు.గ్రేహౌండ్స్ బలగాల్లో కనీసం 700 మంది సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని డీజీపీ అధికారులను ఆదేశించారు. కర్రెగుట్టలతో పాటు ఇతర అటవీ ప్రాంతాల్లో నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడంతో పాటు ఉగ్రవాద దాడులు, హైజాకింగ్ వంటి అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేలా కమాండోలకు ప్రత్యేక శిక్షణ అందించాలని చెప్పారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని స్పష్టం చేశారు.**శిక్షణలో ఆధునిక పద్ధతులకు ప్రాధాన్యం**పోలీసు బలగాల సామర్థ్యాన్ని పెంచడంలో నిరంతర శిక్షణ కీలకమని డీజీపీ పేర్కొన్నారు. ఆయుధాల వినియోగం, శారీరక దృఢత్వం, వ్యూహాత్మక ఆలోచన, క్షేత్రస్థాయి కార్యాచరణలో సిబ్బంది మరింత నైపుణ్యం సాధించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ మారుతున్న భద్రతా పరిస్థితులకు అనుగుణంగా శిక్షణ విధానాలను మెరుగుపరచాలని అధికారులకు తెలిపారు. 'ఎప్పుడైనా.. ఎలాంటి పరిస్థితుల్లోనైనా.. చర్యలకు సిద్ధం' అనే లక్ష్యంతో బలగాలు పనిచేయాలని పిలుపునిచ్చారు.**జాతీయ స్థాయి పోటీల్లో ప్రథమ స్థానమే లక్ష్యం**వచ్చే ఏడాది ఫిబ్రవరి 2 నుంచి రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో జరగనున్న అఖిల భారత పోలీస్ కమాండో పోటీల్లో తెలంగాణ బలగాలు ప్రథమ స్థానం సాధించాలని డీజీపీ ఆకాంక్షించారు. గతంలో నిర్వహించిన పోటీల్లో తెలంగాణ బలగాలు నాలుగో స్థానంలో నిలిచాయని గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాల అధిపతి డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. ఈసారి మెరుగైన ఫలితాలు సాధించేందుకు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని వివరించారు. పోటీల్లో పాల్గొనే కమాండోలు అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేలా ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.**అమర పోలీసుల పేరుతో షూట్ హౌస్**రాజేంద్రనగర్‌లో ఏర్పాటు చేసిన నూతన షూట్ హౌస్‌కు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది సందీప్, పవన్, శ్రీధర్‌ల జ్ఞాపకార్థం వారి పేరును పెట్టారు. ఈ శిక్షణ కేంద్రాన్ని అత్యవసర పరిస్థితుల్లో వేగంగా నిర్ణయాలు తీసుకుని చర్యలు చేపట్టేలా రూపొందించారు. పరిశీలించడం, పరిస్థితులను అంచనా వేయడం, నిర్ణయం తీసుకోవడం, చర్యలు చేపట్టడం అనే నాలుగు దశలతో కూడిన ఓఓడీఏ విధానంలో శిక్షణ అందించనున్నారు.ఈ కేంద్రం ద్వారా కమాండోలకు వాస్తవ పరిస్థితులను పోలిన శిక్షణ అందించడంతో పాటు క్లిష్టమైన సందర్భాల్లోనూ సమర్థంగా వ్యవహరించే నైపుణ్యాలను పెంపొందించనున్నారు. కార్యక్రమంలో పలువురు పోలీసు ఉన్నతాధికారులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయంతోనే సమాజంలో సమానత్వం సాధ్యం

విశాఖపట్నం,నవంబర్ 14 : న్యాయ విద్యార్థులు న్యాయశాస్త్రంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ న్యాయ కళాశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జస్టిస్ కె. రామస్వామి స్మారకోపన్యాసంలో ఆయన పాల్గొన్నారు.నిస్సహాయుల పక్షాన నిలబడి నిర్భయంగా సత్యాన్ని సమర్థించాలని, ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేధతో న్యాయరంగంలో కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని, ఏఐ ద్వారా లభించే సమాచారాన్ని ప్రామాణిక ఆధారాలతో ధ్రువీకరించుకోవాలని సూచించారు. ఏఐ వినియోగంలో మానవ పర్యవేక్షణ తప్పనిసరని స్పష్టం చేశారు.సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా మానవత్వం, నైతిక విలువలు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో న్యాయబంధు (ప్రోబోనో) క్లబ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో వీసీ ఆచార్య జి.పి. రాజశేఖర్, ఇతర అధికారులు, న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విలక్షణ నటుడు గిరిబాబు కన్నుమూత

హైదర్‌బాద్,నవంబర్ 14 :తెలుగు సినీ పరిశ్రమలో విలక్షణ నటుడిగా గుర్తింపు పొందిన సీనియర్ నటుడు గిరిబాబు (80) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని కొండాపూర్ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు.1946 జూన్ 8న ప్రకాశం జిల్లా రావినూతలలో జన్మించిన గిరిబాబు అసలు పేరు యర్రా శేషగిరిరావు. 1973లో 'జగమే మాయ' చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేశారు. హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఐదు దశాబ్దాల పాటు 600కుపైగా చిత్రాల్లో నటించారు. నటుడిగానే కాకుండా నిర్మాతగా, దర్శకుడిగా కూడా రాణించారు. జయభేరి పతాకంపై పలు చిత్రాలను నిర్మించారు.గిరిబాబు మృతిపట్ల చిరంజీవి, మోహన్‌బాబు, బాలకృష్ణ, పవన్ కల్యాణ్ తదితర సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఫిల్మ్ ఛాంబర్‌లో అభిమానుల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఉంచిన అనంతరం స్వగ్రామమైన రావినూతలకు తరలించారు. ఆదివారం అక్కడ అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

తెలంగాణ కాంగ్రెస్ పగ్గాలు బీఎం సందీప్‌కు...

హైదరాబాద్,నవంబర్ 14 : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల నూతన ఇన్‌చార్జిగా బీఎం సందీప్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం నియమించింది. ఇప్పటివరకు ఈ బాధ్యతలు నిర్వహించిన మీనాక్షి నటరాజన్ స్థానంలో ఆయనకు అవకాశం కల్పించింది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అధికారిక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రంలో పార్టీ కార్యక్రమాల పర్యవేక్షణ, నాయకుల మధ్య సమన్వయం, సంస్థాగత బలోపేతం వంటి బాధ్యతలను సందీప్ నిర్వహించనున్నారు. గతంలో ఆయన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత బాధ్యతల్లో పనిచేశారు. మీనాక్షి నటరాజన్ సేవలను కాంగ్రెస్ అధిష్ఠానం ఈ సందర్భంగా అభినందించింది.

తెలంగాణ అభివృద్ధికి చేయూతనివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులో ఉన్న పెట్టుబడి అవకాశాలు, అభివృద్ధి ప్రణాళికలు, వివిధ రంగాల్లో ఉన్న అవకాశాలను ప్రపంచానికి వివరించాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు రావడంతో పాటు దీర్ఘకాలిక అంతర్జాతీయ భాగస్వామ్యాలు ఏర్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.హైదరాబాద్‌లో రెండు రోజులపాటు నిర్వహించిన భారత్ సమ్మిట్-2.0 ముగింపు కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రసంగించారు. మారుతున్న ప్రపంచ వ్యవస్థలో భారతదేశ స్థానం, కృత్రిమ మేధస్సు, క్లౌడ్ క్యాపిటలిజం ప్రభావం, న్యాయమైన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆవశ్యకత, యువత భవిష్యత్తు రాజకీయాలు, దక్షిణ-దక్షిణ దేశాల సహకారం వంటి కీలక అంశాలపై సదస్సులో విస్తృతంగా చర్చలు జరిగాయని తెలిపారు.అలాగే వాతావరణ మార్పులు, అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు, లింగ సమానత్వం తదితర అంశాలపైనా ప్రతినిధులు తమ అభిప్రాయాలను పంచుకున్నారని పేర్కొన్నారు. వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు, నిపుణులు, మేధావుల అనుభవాలు, అభిప్రాయాలు, విభిన్న దృక్పథాలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, పరస్పర సహకారంపై గంభీరమైన చర్చలకు ఈ సదస్సు అవకాశం కల్పించిందన్నారు.'ఫార్జింగ్ ఏ న్యూ వరల్డ్' అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ సదస్సు ప్రపంచంలో చోటుచేసుకుంటున్న మార్పులను అర్థం చేసుకోవడంతో పాటు, వాటికి అనుగుణంగా భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన అవసరాన్ని చర్చించేందుకు దోహదపడిందని ఉత్తమ్ వివరించారు. అంతర్జాతీయ ప్రతినిధులు తెలంగాణ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని కోరారు.

సామాజిక న్యాయంతోనే తెలంగాణ ప్రగతి

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీ ఆలోచనలకు కార్యరూపం ఇచ్చేందుకే ఈ సమ్మిట్ వేదికగా 'అవర్ వరల్డ్ ఇన్‌స్టిట్యూట్'ను ప్రారంభించామని చెప్పారు. కృత్రిమ మేధ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సమానత్వం, వాతావరణ మార్పులు, శాంతి, మీడియా భవిష్యత్తు, ప్రజాస్వామ్య వ్యవస్థల పనితీరు వంటి అంశాలపై జరిగిన చర్చల్లో వివిధ దేశాల ప్రతినిధులు, మేధావులు పాల్గొన్నారని వివరించారు.వివిధ దేశాల అనుభవాలు, ఆలోచనలు పరస్పరం పంచుకోవడానికి భారత్ సమ్మిట్ వేదికగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రపంచ సమస్యలపై లోతైన పరిశోధన, విధానపరమైన చర్చలకు ఈ సంస్థ దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0'కు దేశ, విదేశీ ప్రతినిధులు హాజరుకావాలని శ్రీధర్‌బాబు ఆహ్వానించారు.

సమానత్వ సమాజానికి సంస్కృతే పునాది

(మొదటి పేజీ తరువాయి)

ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక అభివృద్ధి ఫలాలు కొద్దిమందికే పరిమితం కాకుండా రైతులు, కార్మికులు, యువత, బలహీన వర్గాలకు చేరాలని అన్నారు.సంస్కృతి అంటే కేవలం కళలు, సంగీతం, నృత్యాలు, పండుగలు మాత్రమే కాదని, ప్రజల జీవన విధానం, ఆలోచనలు, విశ్వాసాలు, సంప్రదాయాల సమాహారమని వివరించారు. భారతీయ నాగరికత, వారసత్వ విలువలను కాపాడుతూ భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మహాత్మా గాంధీ బోధించిన అహింస, సరళ జీవనం, శాంతియుత సహజీవన సూత్రాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. **కళలతో సామాజిక చైతన్యం** ప్రభుత్వం చేపడుతున్న ప్రభాత భేరి కార్యక్రమం ద్వారా జానపద కళలు, సంగీతం, నాటకాలతో ప్రజల్లో సామాజిక సమస్యలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, వరకట్నం, గృహహింస, ఆన్‌లైన్ బెట్టింగ్, సైబర్ మోసాలపై ప్రజలను చైతన్యపరుస్తున్నామని చెప్పారు.కళాకారులను ప్రోత్సహించడంతో పాటు సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాలని మంత్రి సూచించారు. వివిధ దేశాల మధ్య సాంస్కృతిక మార్పిడి, కళాకారుల పరస్పర సహకారం, వారసత్వ పరిరక్షణ కార్యక్రమాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, డాక్టర్ అలేఖ్య పుంజాల, ప్రొఫెసర్ అజయ్ గుడవర్తి, సందీప్ దీక్షిత్, ప్రొఫెసర్ అపూర్వానంద్ తదితరులు పాల్గొన్నారు.

పాలంపేట రామప్ప శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారికి అలంకరణ నగలు, చీర బహుకరణ







వెంకటాపూర్ పాలంపేట రామప్ప నవంబర్ 14 (పీపుల్స్ న్యూస్)
పాలంపేట శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో శనివారం కట్టగాని సుదర్శన్ దంపతులు వారి కుమారుడు, కోడలు కుటుంబ సమేతంతో అమ్మవారికి అలంకరణ నగలు, చీర బహుకరణ చేశారు.వారికి, వారి కుటుంబానికి గౌడ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తడక మురళి పూజారి బిస రవి, గౌడ సంఘం పెద్దమనిషి వొల్లాల బిక్షపతి, గౌడ సంఘం సభ్యులు మూల రత్నాకర్, దండ పెళ్లి నాగరాజు, అయితి ప్రవీణ్, కట్టగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం

-అమరావతి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు వీరగాని రాజయ్య
-అమరావతి విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం



వెంకటాపూర్ నవంబర్ 14,(పీపుల్స్ న్యూస్)
అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం. అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు. అందుకు సూచకంగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవంలు జరుపుకుంటామని అమరావతి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు వీరగాని రాజయ్య అన్నారు. శనివారం వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామ సమీపంలో గల అమరావతి విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు రాజయ్య మాట్లాడుతూ మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటాము. భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ ఉత్సవం జరుపుకుంటామని పిల్లలకు తెలిపారు. నెహ్రూకు పిలల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటామని తెలిపారు. పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఉపాధ్యాయులు నెహ్రూ పటానికి పూలమాలలు వేసి జన్మదిన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మూల రాజయ్య, వీరగాని ఆనందం, అంతటి సుమలత, ఉపాధ్యాయులు జె కిరణ్, పి నవ్య, ఎం మౌనిక, పి సోనియా , సిహెచ్ అనూష పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో గిగ్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట.

- కార్మికుల హక్కులకు చట్టబద్ధమైన రక్షణ కల్పించడం గకాంగ్రెస్ ముందుచూపు....
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నాం: కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మెద్దల్ --మల్కాజిగిరి జిల్లా మదన్ మోహన్ .....



బాలానగర్ నవంబర్ 14 (పీపుల్స్ న్యూస్)
ఎన్నో ఏళ్లుగా అసంఘటిత రంగంలో పనిచేస్తూ అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న గిగ్ కార్మికులకు సామాజిక భద్రత కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ అన్నారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు చట్టబద్ధమైన భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అభివర్ణించారు. శనివారం హైదరాబాద్‌లో ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్న కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మదన్ మోహన్, జావేద్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా గిగ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మదన్ మోహన్ అభినందించారు.ఆయన మాట్లాడుతూ.. నేటి ఆధునిక సేవా రంగంలో గిగ్ కార్మికుల పాత్ర ఎంతో కీలకంగా మారిందని, ఇంటింటికీ సరుకులు చేరవేయడం నుంచి రవాణా, ఇతర ఆన్‌లైన్ సేవల వరకు వారు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఇంతటి కష్టపడుతున్న కార్మికులకు ఉద్యోగ భద్రత, సామాజిక భరోసా, సంక్షేమ ప్రయోజనాలు అందకపోవడం ఆందోళనకరమన్నారు. వారి శ్రమకు తగిన గుర్తింపు, కుటుంబాలకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.గత శాసనసభ ఎన్నికల్లో గిగ్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని కార్యరూపంలోకి తీసుకురావడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. కేవలం హామీలకే పరిమితం కాకుండా ప్రజలకు ఇచ్చిన మాటను ఆచరణలో చూపిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. కార్మికుల హక్కులకు రక్షణ, వారి ఆత్మగౌరవానికి ప్రాధాన్యత, సామాజిక భద్రతకు చట్టబద్ధమైన భరోసా కల్పించే ఈ చర్యలు తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెడతాయని మదన్ మోహన్ ఆశాభావం వ్యక్తం చేశారు. పేదలు, కార్మికులు, సామాన్య ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రధాన ప్రాధాన్యతగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

సి.పి.ఎం.పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక.

కండువా కప్పి ఆహ్వానించిన పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డి గారు...



ఖమ్మం/నేలకొండపల్లి /నవంబర్14/(పీపుల్స్ న్యూస్)
నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ వార్డు మెంబర్ మహేశ్వర పద్మావతి గారు శనివారం కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.. రెవెన్యూ శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ చేరిక జరిగింది.. ఈ మేరకు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడాలి గోవిందరావు ప్రత్యేక చొరవతో క్యాంపు ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా కప్పి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు కాంగ్రెస్ ప్రజా పాలనకు ఆకర్షితులై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరటం తమకు ఎంతో సంతోషంగా ఉందని వార్డు మెంబర్ మహేశ్వర పద్మావతి హర్షం వ్యక్తం చేశారు

కోర్టు సెలవు... అర్ధరాత్రి కొలువు..!

- స్టే అమల్లో ఉండగానే కొత్త కమిటీ ఏర్పాటు..
- శుక్రవారం రాత్రి 9 గంటలకు ప్రమాణ స్వీకారం..
- నూతన పాలకవర్గ ఏర్పాటు పై జోరుగా చర్చ..



PROCEEDINGS OF THE DEPUTY REGISTRAR/ DISTRICT COOPERATIVE OFFICER, MULUGU

Present:Sri. Sardhar Singh Maloth
Dy. Registrar/Dist. Coop. Officer, Mulugu.

Prcdgs. No. : 171/PIC/2025-C Date: 19.11.2025

Sub:- Cooperation Department – PACS – Extend the term of the outgoing Person In-charge Committee – Orders – Issued.

Read: 1.Proc.Rt.No.8719/2018 – P – V, Dated: 14.08.2025 of the Commissioner for Cooperation and Registrar of Cooperative Societies, TG, Hyderabad.
2.Prcdgs.Rc.No.171/PIC/2025-C, Dated: 10.09.2025, of the DCO, Mulugu.
3.Prcdgs.Rc.No.171/PIC/2025-C, Dated: 10.09.2025, of the DCO, Mulugu.
4.Interim Orders of Hon'ble High Court, dated: 22.09.2025 in I.A.No.1 of 2025 in W.P.No 28740 of 2025.

*****

ORDER:

Whereas vide reference 3rd read above, the term of existing/outgoing managing committee of PACS Laxmidevipeta, has not been extended and official PIC has been appointed to manage the affairs of the PACS, due to the reasons mentioned there in.

The said orders of the District Cooperative Officer were challenged by the members of Ex-Managing Committee before the Hon'ble High court and the Hon'ble High court vide reference 4th read above, issued interim directions ***to the official respondents to continue the petitioners as Person Incharge Committee of the respondent society until further orders or till the elections are held or till the period under G.O. Rt.No. 386, dated: 14.08.2025 ends, whichever is earlier, except in the cases of persons who have been disqualified under 21 AA of the Telangana Cooperative Societies Act, 1964.***

In view of the above interim orders of the Hon'ble High Court, I, DR/DCO Mulugu District, Extend the term of the outgoing Person In-charge Committee of the society of the PACS Laxmidevipeta, to manage the affairs of the society until further orders of the Government.

The Details of Person In-charge Committee:

Sl.No.	Name of the Member Sarva Sri/Smt.	Designation
1	Errabelli Gopal Rao	Person-In-Charge/Chairman
2	Thanda Nagesh	Person-In-Charge/Member
3	Anthati Mogili	Person-In-Charge/Member
4	Nakka Sadaiah	Person-In-Charge/Member
5	Akkapelli Laxmi	Person-In-Charge/Member
6	Chandragiri Rajaiah	Person-In-Charge/Member
7	Embati Sadaiah	Person-In-Charge/Member
8	Gajaveni Prameela	Person-In-Charge/Member
9	Ajmeera Sadar Lal	Person-In-Charge/Member
10	Polsani Bheem Rao	Person-In-Charge/Member
11	Mushkamalla Srinivas	Person-In-Charge/Member
12	Gandrakota Madhukar	Person-In-Charge/Member
13	Milkuri Mahender	Person-In-Charge/Member





వెంకటాపూర్ నవంబర్ 14(పీపుల్స్ న్యూస్)
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకున్న ఘటన ఇప్పుడు ప్రాంతమంతా చర్చనీయాంశంగా మారింది, ఎన్నిక పూర్తయ్యేంత వరకు పాత కమిటీయే కొనసాగుతుందని న్యాయస్థానం చెప్పిన తరువాత కూడా, గత చైర్మన్ తనకు అనుకూలంగా తెచ్చుకున్న ఉత్తర్వులు చేతిలో ఉండగానే అధికారులు పాత వర్గాన్ని తొలగిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసి కొత్త వారికి పీఠం అప్పగించడం, అది కూడా పట్టపగలు కాకుండా రాత్రి వేళ, రైతులకు, గ్రామ ప్రజలకు ముందస్తు సమాచారం లేకుండా, కేవలం సీఈవో ఎదుటే తతంగం ముగించడం వెనుక ముందస్తు ప్రణాళిక ఉందన్న అనుమానాలు బలపడుతున్నాయి, శుక్రవారం తరువాత వచ్చే రెండు రోజులు న్యాయస్థానానికి విరామం కావడంతో గత చైర్మన్ వెంటనే న్యాయ సహాయం పొందలేడని, సోమవారం నాటికి కొత్త వారు బాధ్యతలు తీసుకున్నట్లు కాగితాల్లో నమోదైపోతుందని, ఆ తరువాత అడ్డుకోవడం కష్టమవుతుందని భావించే ఈ సమయాన్ని ఎంచుకున్నారన్న వాదన గ్రామంలో గట్టిగా వినిపిస్తోంది, సోసైటీ చట్టం ప్రకారం నిర్వాహక వర్గం ఓటింగ్ ద్వారానే ఏర్పడాలని, నియామక పద్ధతిలో ఎవరినీ కూర్చోబెట్టకూడదని, గడువు ముగిసినా కొత్త ఎన్నిక వచ్చే వరకు పాత వారే బాధ్యతలు చూసుకోవాలని నిబంధన స్పష్టం చేస్తుండగా, ప్రభుత్వం నియామకాల బాట పట్టి తనకు అనుకూలమైన వారిని పీఠంపై కూర్చోబెడుతోందని, రైతుల కోసం పని చేయాల్సిన సంస్థను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోందని రైతు వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, తెలంగాణ వ్యాప్తంగా వేలాది మంది చైర్మన్లు ఇదే అంశంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి తమ పదవులను కొనసాగించాలని కోరిన నేపథ్యంలో వచ్చిన తీర్పు పాత వారికి ఊరటనిచ్చిందని చెబుతుండగా, న్యాయస్థానం మాట కంటే అధికారుల ఉత్తర్వు గొప్పదా, ఏ ప్రాతిపదికన ఈ ఉత్తర్వు ఇచ్చారు, స్టే విషయం తెలిసి కూడా ఎందుకు ముందుకెళ్లారు, దీని వెనుక అధికార పక్ష పెద్దల ప్రమేయం ఉందా అన్న సందేహాలు ప్రజల్లో చెలరేగుతుండగా, రుణాలు, ఎరువులు, విత్తనాలు, పంట కొనుగోళ్లు వంటి అత్యంత ముఖ్యమైన సేవలు అందించే సంఘంలో ఇంత కీలక మార్పును రైతులకు తెలియకుండా చీకట్లో చేయడం ఏం సంప్రదాయమని గ్రామస్తులు నిలదీస్తుండగా, ఇది న్యాయస్థానాన్ని అవమానించినట్లే అవుతుందా అన్న చర్చ కూడా మొదలవ్వగా, గత చైర్మన్ సోమవారం మళ్లీ న్యాయస్థానం మెట్లెక్కి ధిక్కరణ వ్యాజ్యం వేసేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతుండగా, డిసిఓ ఉత్తర్వు నిలుస్తుందా, హైకోర్టు ఆదేశం నిలుస్తుందా, రాత్రి వేళ జరిగిన ఈ ప్రమాణం చెల్లుబాటు అవుతుందా లేదా అన్నది సోమవారం తేలనుండగా, లక్ష్మీదేవిపేట సోసైటీ వ్యవహారం జిల్లా మొత్తాన్ని కుదిపేస్తోంది.

శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని ఇంజనీరింగ్ పనులపై జోనల్ కమిషనర్ సమీక్ష



శేరిలింగంపల్లి:
జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ ఇంజనీరింగ్ (మెయింటెనెన్స్) విభాగపు పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్.ఈ అన్ని సర్కిళ్ల ఈఈలు డిఈఈలు ఏఈలు మరియు హెచ్.డి తదితర అధికారులు పాల్గొన్నారు. జోన్ పరిధిలో జరుగుతున్న మోడల్ రోడ్లు, జంక్షన్ల అభివృద్ధి, క్రీడా ప్రాంగణాలు 'వర్క్ ఫ్రమ్ పార్క్' మరియు 'వన్ వార్డ్ ఎవ్రీ డే' వంటి వివిధ అభివృద్ధి పనుల పురోగతిని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ సమీక్షించారు.
ఈ సందర్భంగా అధికారులకు జోనల్ కమిషనర్ కీలక ఆదేశాలు జారీ చేశారు:
రికార్డులు డ బోర్డుల ఏర్పాటు: పూర్తయిన అన్ని పనులకు సంబంధించిన ఎం.బి. రికార్డులను వెంటనే నమోదు చేయాలి. పనులు పూర్తయిన ప్రతి ప్రాంతంలో తప్పనిసరిగా 'వర్క్ కంప్లీషన్ బోర్డులు' ఏర్పాటు చేయడంతో పాటు, ఆ పనులకు సంబంధించిన వీడియోలను చిత్రీకరించి పీ.ఎం.యూ కు పంపించాలి.ఫిర్యాదుల సత్వర పరిష్కారం: 'మై క్యూర్') ఫిర్యాదులతో పాటు, ఎక్స్ (ఎఱ్ఱవతీ), పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలు (ఊఱవతీంవ చీవఇం), మరియు ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సత్వరమే పరిష్కరించాలి.
నాణ్యత డ ఐకానిక్ ప్రాజెక్టులు: చేపట్టే ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి. ఫుట్‌పాత్‌లు, శ్మశాన వాటికలు జంక్షన్లు, ఫ్రీ-లెఫ్ట్‌ల ఏర్పాటు మరియు నీరు నిలిచే ప్రాంతాల పరిష్కారం వంటి ఐకానిక్ ప్రాజెక్టులను మరింత ఎక్కువ సంఖ్యలో చేపట్టాలి.
నూతన పనుల ప్రారంభం: ఇటీవల మంజూరైన ఇంకుడు గుంతల పనులు మరియు విలీన ప్రాంతాల డ్రైనేజీ ప్యాకేజీ పనులను తక్షణమే క్షేత్రస్థాయిలో ప్రారంభించే అంశంపై సమావేశంలో చర్చించి, తగు సూచనలు చేశారు.

కరువు ప్రభావం,

నాగర్‌కర్నూల్.:



కరువు ప్రభావం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా విద్యార్థులందరి ఫీజులను ప్రభుత్వం తక్షణమే మాఫీ చేయాలని లేదా ప్రభుత్వమే పూర్తిగా భరించాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలముల ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు.

జీవిత సాఫల్య పురస్కార గ్రహీతకు ఘన సన్మానం.



వనపర్తి బ్యూరో నవంబర్ 14 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత సాఫల్య పురస్కారం--2026 అందుకున్న పాలమూరు విశ్వవిద్యాలయం పీజీ సెంటర్ వనపర్తి అసిస్టెంట్ ప్రొఫెసర్ యువరాజును శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, పట్టణ అధ్యక్షులు కదిరే రాములు,మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ సమక్షంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..విద్యారంగంలో విశేష కృషి చేస్తూ విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతున్న యువరాజు సేవలు అభినందనీయమని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. యువతకు విద్యా మార్గదర్శకత్వం అందిస్తూ, ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ప్రోత్సహిస్తున్న ఆయన కృషి సమాజానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ది ఇండియన్ ఫోరం ఫర్ సోషల్ లీడర్స్ అండ్ అచీవర్స్ సంస్థ జీవిత సాఫల్య పురస్కారం అందించడం జిల్లాకే గర్వకారణమన్నారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో కీలకమని, నిబద్ధతతో విద్యా సేవలు అందించే ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు.యువరాజు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మచారి, బి కృష్ణ,కౌన్సిలర్ శరవంద, ఎల్ఐసి కృష్ణ, ఎండి బాబా, నాగరాజు, రోహిత్ పలువురు ఉన్నారు.

చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



నాగర్‌కర్నూల్,:భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం వందలాదిగా తరలి రండి కరువు భూతాన్ని తరిమికొడదాం

పల్నాడు జిల్లాలో ధరల నియంత్రణపై అధికారుల సమీక్ష

పల్నాడు జిల్లా:
బియ్యం బస్తాలపై ఖచ్చితమైన తూకం, తయారీ తేదీ, ఇన్వాయిస్ వివరాలు తప్పనిసరిప్రభుత్వం నిర్ణయించిన ధరలకే నిత్యావసర వస్తువులు విక్రయించాలి: జాయింట్ కలెక్టర్ సంజన శ్రీహర్షపల్నాడు జిల్లా: జిల్లాలో నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ, వినియోగదారుల ప్రయోజనాల పరిరక్షణ లక్ష్యంగా కలెక్టరేట్‌లో ధరల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సంజన శ్రీహర్ష అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బియ్యం బస్తాల విక్రయాలు, తూకాల్లో పారదర్శకత, ధరల అమలుపై చర్చించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. బియ్యం బస్తాలపై ఖచ్చితమైన బరువు, తయారీ తేదీ, ఇన్వాయిస్ వివరాలు తప్పనిసరిగా ముద్రించాలని స్పష్టం చేశారు. బస్తాలపై పేర్కొన్న బరువుకు, వాస్తవ బరువుకు ఎలాంటి వ్యత్యాసం ఉండకూడదని, బస్తాలపై వాస్తవ తూకానికి అనుగుణంగా స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే ప్రభుత్వం ప్రకటించిన ధరలకే నిత్యావసర వస్తువులను విక్రయించాలని, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైస్ మిల్లర్లు, లీగల్ మెట్రాలజీ అధికారుల మధ్య నెలకొన్న సమస్యలపై సమావేశంలో చర్చించి, ఇరువర్గాల మధ్య పరస్పర అవగాహన కుదిర్చారు. నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రముఖ సినీనటుడు గిరిబాబు (80) కన్నుమూత..! తెలుగు సినీ పరిశ్రమలో విషాదం..!



తెలుగు చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా గుర్తింపు పొందిన ప్రముఖ సినీనటుడు గిరిబాబు (80) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో తెలుగు సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది.1946 జూన్ 8న ప్రకాశం జిల్లా రావినూతలలో జన్మించిన గిరిబాబు.. 1973లో 'జగమే మాయ' చిత్రంతో విలన్‌గా తన సినీ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనంతరం విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్న పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించుకున్నారు.తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో 600కు పైగా చిత్రాల్లో నటించి మెప్పించారు. నటుడిగానే కాకుండా నిర్మాతగా, దర్శకుడిగా కూడా తెలుగు చిత్ర పరిశ్రమకు సేవలందించారు. తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న గిరిబాబు మరణం సినీ రంగానికి తీరని లోటుగా నిలవనుంది.

ప్రజా సేవే పరమావధిగా..పేదోడి గుండె చప్పుడుగా కౌటం రవి పటేల్ ప్రస్థానం

- తెలంగాణ ఉద్యమం నుంచి బీసీ రాజ్యాధికార పోరాటం వరకు-ఆపని యోధుడు కౌటం రవి పటేల్
- పదవుల కోసం కాదు..పేదల కోసం రాజకీయం చేస్తున్న మున్నూరు కాపు బిడ్డ - కౌటం రవి పటేల్
- ప్రజా సేవే లక్ష్యంగా..పేద ప్రజల కోసం నిరంతర పోరాటం-కౌటం రవి పటేల్

భూపాలపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (పీపుల్స్ న్యూస్)
పదవి ఉంటేనే సేవ చేయాలని చాలా మంది అనుకుంటారు. కానీ పదవి లేకపోయినా ప్రజల్లో ఉంటూ, పేదోడి కష్టంలో తోడుగా నిలుస్తున్న నాయకుడు కౌటం రవి పటేల్. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గొర్లవీడు గ్రామంలో 1987 ఫిబ్రవరి 24న ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన రవి పటేల్, డిగ్రీ వరకు చదువుకున్నారు. చదువుకునే రోజుల నుండే తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని, ప్రజా ఉద్యమాల నుండే తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు.

తీన్మార్ మల్లన్నతో 6 ఏళ్ల ప్రస్థానం
2020 నుండి ప్రముఖ జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్నతో కలిసి నడుస్తూ, తీన్మార్ మల్లన్న టీం కన్వీనర్ గా ఐదేళ్లు విజయవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతూ బీసీ రాజ్యాధికారం, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్నారు.

రాజకీయంగా ఎన్నో ఆటుపోట్లు... అయినా వెనకడుగు వేయని



నాయకుడు
2018లో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి తన రాజకీయ ధైర్యాన్ని చాటుకున్నారు. 2021లో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి తీన్మార్ మల్లన్నకు అండగా నిలబడ్డారు. 2023లో తీన్మార్ మల్లన్న సహకారంతో భూపాలపల్లి, వరంగల్ ఈస్ట్ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. గెలుపోటములు సహజమన్నా, ప్రజా సమస్యలపై పోరాటంలో మాత్రం ఎక్కడా రాజీ పడలేదు.

పేదోడి ఇంట్లో కష్టం వస్తే.. ముందుండేది రవి పటేలే!
ఆరేళ్లుగా రవి పటేల్ చేస్తున్న సేవకు లెక్కే లేదు. రాజకీయాలకు అతీతంగా...డబ్బులు లేక గుండె ఆపరేషన్, లివర్ ఆపరేషన్ చేయించుకోలేని పేదలకు తన వంతు ఆర్థిక సాయం అందించారు. చిన్నపిల్లల వైద్యానికి అండగా నిలిచారు. పేద కుటుంబంలో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలకు సాయం చేయడంతో పాటు, ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించి మానవత్వాన్ని చాటారు. జిల్లా వ్యాప్తంగా 4 సార్లు రక్తదాన శిబిరాలు, 5 సార్లు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి కంటి, గుండె, కిడ్నీ పరీక్షలు చేయించి వందలాది మందికి ఉచిత వైద్య సేవలు అందించారు.

ఈ సందర్భంగా కౌటం రవి పటేల్ మాట్లాడారు.
"నాకు పదవులు ముఖ్యం కాదు, ప్రజా సేవే ముఖ్యం. బీసీలకు రాజకీయ అధికారం దక్కాలి, పేదోడికి సమాన న్యాయం జరగాలి. భూపాలపల్లి నియోజకవర్గంలో ఎక్కడ సమస్య వచ్చినా నేను ముందుంటా. మున్నూరు కాపు బిడ్డగా, బడుగు బలహీన వర్గాల బిడ్డగా వారి అభ్యున్నతి కోసమే నా జీవితాన్ని అంకితం చేస్తా. ఇదే నా రాజ్యాధికార పోరాటం" అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలే అజెండాగా, పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా, బీసీ రాజ్యాధికార సాధనే ధ్యేయంగా కౌటం రవి పటేల్ తన ప్రస్థానాన్ని దూసుకుపోతున్నారు.

ఓబీసీల కోటా తేల్చాకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

- వేముల మహేందర్ గౌడ్ డిమాండ్
- బీసీ మహిళలకు సబ్ కోటా లేకుండా మహిళా బిల్లు వృధా
- 30 ఏళ్లుగా బీసీలకు అన్యాయమే -కేంద్రం వైఖరిపై వేముల ఫైర్

మొగుళ్ళ పల్లి ప్రతినిధి నవంబర్ 14 (పీపుల్స్ న్యూస్)
చట్టసభల్లో 50 శాతం సీట్లు పెంచేందుకు నియోజకవర్గాల పునర్విభజన, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కేంద్రం తీసుకొస్తున్న మూడు బిల్లుల్లో ఓబీసీలకు, ఓబీసీ మహిళలకు కోటా తేల్చకుండా అమలు చేస్తే ఓబీసీలకు ఒరిగేదేమీ ఉండదని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఆ మూడు బిల్లులు వీగిపోవడానికి కారణం బీసీల డిమాండ్లను పట్టించుకోకపోవడమేనన్నారు. ఏప్రిల్ 16న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద దేశవ్యాప్తంగా ఉన్న



ఓబీసీ కుల సంఘాలు, మహిళా సంఘాలు "మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా" కావాలని మహా ధర్నా చేసినా, 17న ఏపీ భవన్ వద్ద బిల్లుల ప్రతులను దగ్ధం చేసినా కేంద్రం పట్టించుకోలేదని విమర్శించారు.

బీసీలకు ప్రయోజనం శూన్యం
డీలిమిటేషన్ ద్వారా పెంచిన 50 శాతం స్థానాల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు లేకుండా, 33 శాతం మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా లేకుండా ఎన్ని చట్టాలు తెచ్చినా బీసీలకు ప్రయోజనం శూన్యమని వేముల మహేందర్ గౌడ్ స్పష్టం చేశారు. గత మూడు దశాబ్దాలుగా ఓబీసీ సంఘాలు పోరాడుతున్నా పాలక, ప్రతిపక్షాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. పార్లమెంటులో ఏ ఒక్క పార్టీ ఎంపీ కూడా బీసీల రిజర్వేషన్ల గురించి మాట్లాడకపోవడం విచారకరమన్నారు.

బీసీలను ఓటు యంత్రాలుగా చూడొద్దు
ఓబీసీల కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని 30 ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నామని, బీసీలను కేవలం ఓట్లేసే యంత్రాలుగా చూస్తూ అధికార పీఠాలను పెత్తందారీ వర్గాలే అధిష్టించాలనుకోవడం తగదని ఆయన అన్నారు. ఈ శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనైనా అన్ని పార్టీల ఎంపీలు బీసీల పట్ల ఉదాసీనత విడనాడి, రాజ్యాంగ సవరణతో పాటు ఓబీసీలకు జనాభా దామాషా మేరకు సీట్లు కేటాయించేలా సవరణ చేసి, 30 ఏళ్ల బీసీల కలలను సాకారం చేయాలని కేంద్రానికి, ఎంపీలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు వేముల మహేందర్ గౌడ్ తెలిపారు.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభం.





ఖమ్మం/నవంబర్14 /(పీపుల్స్ న్యూస్)
జిల్లా గ్రంథాలయ సంస్థ, ఖమ్మం ఆధ్వర్యంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ తుమ్మల యుగేందర్ గారు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా తమ జ్ఞానాన్ని, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. నేటి డిజిటల్ యుగంలో కూడా పుస్తక పఠనానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అవసరమైన మరమ్మతు పనులను చేపట్టేందుకు తన వంతు సహకారం అందిస్తానని, మరమ్మతు పనులు త్వరితగతిన చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ మహ్మద్ ఖాదర్ బాబా గారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు విజ్ఞానాన్ని అందించడమే కాకుండా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించాలని కోరారు. గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ కార్పొరేటర్ శ్రీ పాలకుర్తి గారు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. పద్మజ గారు, గ్రేడ్-× లైబ్రేరియన్ శ్రీ సి. మాల్సూరు గారు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ కే.వి.ఎస్.ఎల్.ఎన్. రాజు గారు పాల్గొన్నారు.అలాగే గ్రేడ్-××× లైబ్రేరియన్లు శ్రీ బాబు గారు, శ్రీ వెంకటేశ్వర్లు గారు మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న వివిధ కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత, పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

దేశానికే ఆదర్శం తెలంగాణ గ్రేహౌండ్స్!

- నక్సలిజం, ఉగ్రవాద కట్టడిలో కీలక శక్తి.. ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి
- ఆల్ ఇండియా పోలీస్ కమాండో పోటీల్లో తెలంగాణకు ప్రథమ స్థానం రావాలి: డీజీపీ సి.వి. ఆనంద్
- రాజేంద్రనగర్‌లో అత్యాధునిక 'SPS OODA షూటింగ్ హౌస్' ప్రారంభం











హైదరాబాద్: క్రైమ్ బ్యూరో, నవంబర్ 14 (పీపుల్స్ న్యూస్)
తెలంగాణ గ్రేహౌండ్స్ దేశ పోలీసు వ్యవస్థకే ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ కొనియాడారు. నక్సలిజం, ఉగ్రవాదం, హైజాకింగ్ వంటి తీవ్రమైన ముప్పులను సమర్థంగా ఎదుర్కొంటూ రాష్ట్ర అంతర్గత భద్రతతోపాటు దేశ భద్రతలోనూ గ్రేహౌండ్స్, ఆక్టోపస్ దళాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. రాజేంద్రనగర్‌లో శనివారం గ్రేహౌండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక 'ఝూ ఝాణూ షూటింగ్ హౌస్'ను డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1980వ దశకం నుంచి నక్సల్స్ కార్యకలాపాలు, ఉగ్రవాద ముప్పులను ఎదుర్కోవడంలో గ్రేహౌండ్స్ విశేష ప్రతిభ కనబరిచిందని గుర్తుచేశారు. తెలంగాణ గ్రేహౌండ్స్ పనితీరును ఆదర్శంగా తీసుకుని దేశంలోని పలు రాష్ట్రాలు కూడా ఇలాంటి ప్రత్యేక దళాలను ఏర్పాటు చేసుకున్నాయని తెలిపారు. ఇటీవల అక్టోబరు 31న గుజరాత్‌లోని కెవాడియాలో నిర్వహించిన జాతీయ ఏక్తా దివస్ కార్యక్రమంలో తెలంగాణ గ్రేహౌండ్స్ ప్రదర్శించిన కవాతుకు విశేష ప్రశంసలు లభించాయని చెప్పారు. సిబ్బంది క్రమశిక్షణ, అంకితభావం, శిక్షణలో నిరంతరం రాణించాలని సూచించారు. గ్రేహౌండ్స్ బలగాల సంఖ్య కనీసం 700 మందికి తగ్గకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అటవీ ప్రాంతాల్లో జంగిల్ ప్రాక్టీస్, వార్‌ఫేర్ శిక్షణతోపాటు కర్రెగుట్టల ప్రాంతాల్లో సాధనను నిరంతరం కొనసాగించాలని సూచించారు. హైజాకింగ్, ఉగ్రవాద దాడులు, ఇతర అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. 'ఎనీ టైమ్.. ఎనీ సిచ్యుయేషన్.. యాక్షన్‌కు రెడీ' అనే నినాదంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో 2027 ఫిబ్రవరి 2 నుంచి నిర్వహించనున్న ఆల్ ఇండియా పోలీస్ కమాండో పోటీల్లో తెలంగాణ గ్రేహౌండ్స్ బృందం ప్రథమ స్థానం సాధించాలని ఆకాంక్షించారు. శిక్షణ, షూటింగ్‌లో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని అభినందించారు. జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీసుల కీర్తిని మరింత పెంచాలని సూచించారు.

కఠిన శిక్షణతో కమాండోలు.
డీజీ ఆపరేషన్స్ డా. అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. గ్రేహౌండ్స్ సిబ్బందికి పూర్తి అంకితభావంతో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. శారీరక దృఢత్వం, పరిస్థితులపై అవగాహన, ఫైరింగ్ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. రెండేళ్ల క్రితం జరిగిన ఆల్ ఇండియా పోలీస్ కమాండో పోటీల్లో తెలంగాణ బృందం నాలుగో స్థానం సాధించినట్లు వెల్లడించారు.

అమరవీరుల స్మారకంగా షూటింగ్ హౌస్.
సందీప్, పవన్, శ్రీధర్ అమరవీరుల త్యాగాలకు గుర్తుగా ఈ షూటింగ్ హౌస్‌కు 'ఝూ ఝాణూ షూట్ హౌస్'గా నామకరణం చేశారు. ఇందులో ఝాణూ (Observe, Orient, Decide, Act) అనే నాలుగు సూత్రాలకు ప్రాధాన్యత ఇచ్చారు. పరిస్థితులను పరిశీలించడం, అనుగుణంగా సిద్ధం కావడం, సరైన నిర్ణయం తీసుకోవడం, తక్షణమే చర్యలు చేపట్టడం వంటి సామర్థ్యాలను కమాండోల్లో పెంపొందించడమే ఈ శిక్షణ కేంద్రం ప్రధాన ఉద్దేశం. ఈ కార్యక్రమంలో గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాల అధిపతి డా. అనిల్‌కుమార్, రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, ఏఎస్పీ ఫాతిమా, గ్రూప్ కమాండర్లు ఎండీ అష్ఫాక్, వెంకటేశ్వర్లు, స్క్వాడ్రన్ కమాండర్ రాజు, క్యాంపు కమాండెంట్ విద్యాసాగర్, కమ్యూనికేషన్ డీఎస్పీ సలీం, అసిస్టెంట్ కమాండెంట్ ఎండీ షరీఫ్ బెగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థ పూర్తి పారదర్శకంగా చేపట్టాలి...

- జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్
- చౌక ధరల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేసిన పౌరసరఫరాల అధికారి



ఖమ్మం/ నవంబర్ 14/(పీపుల్స్ న్యూస్)
జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థను పూర్తి పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ అన్నారు. శనివారం పెనుబల్లి మండల కేంద్రంలోని పెనుబల్లి-1 జీసీసీ చౌక ధరల దుకాణం షాప్ నెంబర్ 2231016 ను పౌర సరఫరాల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి మాట్లాడుతూ, తనిఖీల్లో భాగంగా రికార్డుల ప్రకారం ఉండాల్సిన నిల్వలతో పోలిస్తే, దుకాణంలో ఏకంగా 67.42 క్వింటాళ్ల స్టాకు తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారన్నారు. తక్షణ చర్యగా దుకాణంలో మిగిలి ఉన్న 3.00 క్వింటాళ్ల నిల్వను స్వాధీనం చేసుకుని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సమీప రేషన్ డీలర్‌కు అప్పగించామన్నారు. సదరు చౌక ధరల దుకాణ డీలర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత జీసీసీ మేనేజర్‌కు సిఫారసు చేయడంతో పాటు, నిత్యావసర వస్తువుల చట్టం, 1955 లోని సెక్షన్ 6-ఏ కింద కేసు నమోదు చేసినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు పాల్పడే డీలర్లపై ఎటువంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన సరుకులు పూర్తిస్థాయిలో అందేలా జిల్లావ్యాప్తంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయం, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలోని రేషన్ డీలర్లందరికీ, రేషన్ కార్డుదారులకు ఇ-కేవైసీ (వ-ఖ్జ) ప్రక్రియ, మరణించిన యూనిట్ల తొలగింపుపై అత్యంత ప్రాధాన్యతతో కూడిన సూచనలు జారీ చేశారన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో మొత్తం 13,37,262 రేషన్ యూనిట్లు ఉండగా, ఇప్పటివరకు 84.27% యూనిట్లకు మాత్రమే ఇ-కేవైసీ ప్రక్రియ పూర్తయినట్లు, రేషన్ కార్డులో నమోదై ఉన్న కుటుంబ సభ్యులందరూ ఇంకనూ ఇ-కేవైసీ చేయించుకోని యెడల, వెంటనే తమ సమీప రేషన్ దుకాణానికి వెళ్లి ఈ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని కార్డుదారులకు సూచించారు. అలాగే రేషన్ డీలర్లు తమ పరిధిలోని ఇ-కేవైసీ పెండింగ్‌లో ఉన్న కార్డుదారులను ప్రత్యేకంగా గుర్తించి, వారికి సమాచారం అందించి త్వరితగతిన పూర్తి చేయించాలని ఆదేశించారు. దీనితో పాటు రేషన్ కార్డులో నమోదై ఉన్న కుటుంబ సభ్యులు ఎవరైనా మరణించినట్లయితే, అట్టి మరణించిన యూనిట్లను వెంటనే రేషన్ కార్డుల నుండి తొలగించవలసిందిగా తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సక్రమంగా చేరేలా ఈ నెలాఖరులోపు ఈ ప్రక్రియలన్నీ పూర్తి చేయడానికి రేషన్ కార్డుదారులందరూ సహకరించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి విజ్ఞప్తి చేశారు.

ప్రజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.. చిన్నారుల నృత్య ప్రదర్శనలతో సందడి.



ఉప్పల్ : నవంబర్ 14 (పీపుల్స్ న్యూస్) బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్‌లోని ప్రజ్ఞాన్ ది స్కూల్‌లో శనివారం వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల దుస్తులు ధరించి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలకు చేసిన నృత్య ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ఆటపాటలు, ఉత్సాహభరిత ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా ఐదో తరగతి విద్యార్థి బొమ్మ సాత్విక్ నాయకత్వంలో తోటి విద్యార్థులు ప్రదర్శించిన ప్రత్యేక నృత్య రూపకం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు చక్కటి సమన్వయంతో లయబద్ధంగా చేసిన నృత్యాలు, వారి హావభావాలు సభికులను అలరించాయి. దేశభక్తి, జాతీయ సమైక్యత సందేశాన్ని ప్రతిబింబించేలా సాగిన ఈ ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. చిన్నారుల ప్రతిభకు సభా ప్రాంగణం చప్పట్లతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో బొమ్మ సాత్విక్‌తో పాటు మూడో తరగతి విద్యార్థి బొమ్మ భార్గవ్, శివకేశ్, ప్రణీత్, అనాస్, లోక్షిత్, అనిరుధ్, వర్షిత్ తదితర విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ముఖ్యంగా బొమ్మ సాత్విక్ ప్రదర్శించిన నాయకత్వ లక్షణాలను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువుతో పాటు సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, దేశభక్తి భావాలను పెంపొందించేందుకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొంది. ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహించడమే పాఠశాల లక్ష్యమని తెలిపింది. బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తోడ్పడే ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సందేశమిచ్చారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శకుంతల, ఉపాధ్యాయులు అరుణ, సునీత, ఎలిజబెత్, స్వర్ణ, శ్రావంతి, రోజా, నవనీత, నాగమణి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శనలను అభినందించి వారిని ప్రోత్సహించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లోని అంతర్లీన ప్రతిభను వెలికితీసేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని పాఠశాల యాజమాన్యం వెల్లడించింది.

డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ వాడితే ఇక తప్పదు జరిమానా!

- హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల కొరడా.. ప్రత్యేక తనిఖీల్లో 4,252 మందిపై కేసులు నమోదు
- వీరిలో 3,548 మంది ద్విచక్ర వాహనదారులు.. 662 మంది కార్ల డ్రైవర్లు

హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 14 (పీపుల్స్ న్యూస్)
వాహనం నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడుతున్నారా? అయితే జాగ్రత్త.. మీ నిర్లక్ష్యం మీ ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారే ప్రమాదం ఉంది. రహదారి భద్రతకు విఘాతం కలిగిస్తూ పరధ్యానంగా వాహనాలు నడిపే వారిపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్లు వినియోగిస్తున్న వాహనదారులపై చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో ఏకంగా 4,252 మందిపై కేసులు నమోదు చేశారు. నవంబర్ 8 నుంచి నవంబర్ 14 వరకు నిర్వహించిన ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ సెల్‌ఫోన్లు వినియోగిస్తున్న వారిని పోలీసులు గుర్తించారు. వీరిలో 3,548 మంది ద్విచక్ర వాహనదారులు, 42 మంది ఆటో డ్రైవర్లు, 662 మంది నాలుగు చక్రాల వాహనదారులు ఉన్నారు.

ఒక్క క్షణం నిర్లక్ష్యం.. ప్రాణాలకే ముప్పు!
వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ ఉపయోగించడం అత్యంత ప్రమాదకరమైన ట్రాఫిక్ ఉల్లంఘన అని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఫోన్‌పై దృష్టి పెట్టడం వల్ల డ్రైవింగ్‌పై ఏకాగ్రత తగ్గి, ప్రమాదాన్ని గుర్తించే సమయం ఆలస్యమవుతుందని పేర్కొంటున్నారు. ఒక్క క్షణం పరధ్యానం కూడా ఘోర రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుందని స్పష్టం చేస్తున్నారు.

జీరో టాలరెన్స్ విధానంలో తనిఖీలు.
సెల్‌ఫోన్ వినియోగిస్తూ వాహనాలు నడిపే వారిపై జీరో టాలరెన్స్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. ప్రజల ప్రాణాల రక్షణే లక్ష్యంగా భవిష్యత్తులోనూ ప్రత్యేక తనిఖీలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) డి. జోయల్ డేవిస్ వాహనదారులకు కీలక సూచనలు చేశారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ల వినియోగాన్ని పూర్తిగా నివారించాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. తమ భద్రతతో పాటు రహదారిపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలను కూడా దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని విజ్ఞప్తి చేశారు.

రామ్‌లీలా మైదానంలో 50 వేల మందికే అనుమతి.. ఢిల్లీ పోలీసుల కొత్త రూల్స్..!

న్యూఢిల్లీ, నవంబర్ 14: ఢిల్లీలోని జంతర్ మంతర్ ప్రాంతం ఇటీవల వరుస నిరసనలతో అట్టుడికింది. ఓట్ చోరీ, నీట్ యూజీ పరీక్ష అంశాలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ), కాంగ్రెస్ పార్టీలు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. ఈ సందర్భంగా దేశ రాజధానిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఢిల్లీ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. నిరసనలు, ప్రదర్శనలకు అనుమతించే ప్రాంతాల జాబితా నుంచి జంతర్ మంతర్‌ను తొలగించారు. ప్రత్యామ్నాయ వేదికలుగా రామ్‌లీలా గ్రౌండ్, బురారీ గ్రౌండ్, సీబీడీ గ్రౌండ్‌లను నిర్ణయించారు. ఈ సందర్భంగా రామ్‌లీలా మైదాన్‌లో నిర్వహించే నిరసనలు, ప్రదర్శనలు, ర్యాలీలు, బహిరంగ సమావేశాల నియంత్రణకు ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని ఢిల్లీ పోలీసులు రూపొందించారు. ముసాయిదా మార్గదర్శకాల ప్రకారం.. రామ్‌లీలా మైదాన్‌లో 50 వేల మందికి మించి గుమిగూడేందుకు అనుమతి ఉండదు. అయితే, నిరసనల్లో పాల్గొనే వారి సంఖ్యను కార్యక్రమ స్వభావం, జనసమూహ పరిమాణం, అందుబాటులో ఉన్న భద్రతా ఏర్పాట్ల ఆధారంగా సంబంధిత అధికారులు నిర్ణయిస్తారు. అలాగే ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే నిరసనలకు అనుమతి ఇవ్వనున్నారు. అంతేకాకుండా, కార్యక్రమ నిర్వాహకులు పోలీసుల అనుమతి కోరే ముందు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తును సాధారణంగా ప్రతిపాదిత కార్యక్రమానికి కనీసం 10 రోజుల ముందుగా సమర్పించాలి.

ఇకపై అంత్యక్రియలు లైవ్ స్ట్రీమింగ్- చివరి చూపు నోచుకోని వారి కోసం!



న్యూఢిల్లీ:విదేశాల్లో, వేరే రాష్ట్రాల్లో ఉన్న కొందరు తమ ఆప్తుల అంత్యక్రియలకు హాజరుకాలేకపోవచ్చు. అందుకు ప్రయాణ పరిమితులు, వీసా సంబంధిత సమస్యలు, సమయాభావం కారణంగా తమ వారి దహన సంస్కారాలకు రాలేకపోవచ్చు. అలాంటి వారికి కోసం కేరళంలోని కోజికోడ్ కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. మావూర్ రోడ్‌లోని తమ ఆధ్వర్యంలో నడుస్తున్న 'స్మృతిపథం' శ్మశానవాటికలో అంత్యక్రియల ప్రత్యక్ష ప్రసారాన్ని (లైవ్ స్ట్రీమింగ్) ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా శ్మశానవాటికలో ఐదు హై-డెఫినిషన్ కెమెరాలను ఏర్పాటు చేసింది.మొదటి దశలో గ్యాస్ ఆధారిత దహన సంస్కార వ్యవస్థను ఉపయోగించి నిర్వహించే అంత్యక్రియలకు ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. ఈ లైవ్ స్ట్రీమింగ్ సర్వీస్ ప్రారంభంలో ఒకేసారి ఒక అంత్యక్రియను మాత్రమే కవర్ చేస్తుంది. ప్రత్యేక బుకింగ్ ద్వారా ఈ లైవ్ స్ట్రీమింగ్ సౌకర్యాన్ని అందించనుంది. కోజికోడ్ కార్పొరేషన్ ఈ లైవ్ స్ట్రీమింగ్ సౌకర్యాన్ని మృతుడి సన్నిహిత బంధువులకు మాత్రమే పరిమితం చేయాలని యోచిస్తోంది. రిజిస్టర్ చేసుకున్న కుటుంబ సభ్యులకు లింక్, యాక్సెస్ వివరాలు ఎస్ఎంఎస్ లేదా వాట్సాప్ ద్వారా పంపుతుంది. తద్వారా వారు ఎక్కడున్నా తమ వారి అంత్యక్రియలను వీక్షించొచ్చు.వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని!ఈ చొరవ గురించి కోజికోడ్ కార్పొరేషన్ ఆరోగ్య శాఖ అధికారి స్వప్న కీలక విషయాలు వెల్లడించారు. ఇంటికి దూరంగా నివసిస్తున్న కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ చొరవ తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుత కాలంలో చాలా మంది పిల్లలు విదేశాల్లో లేదా ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగం, వ్యాపార నిమిత్తం ఉంటున్నారని చెప్పారు. అందువల్ల తమ వారు మరణించినప్పుడు చాలా మంది స్వస్థలానికి రాలేకపోతున్నారని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని కోజికోడ్ కార్పొరేషన్ ఈ లైవ్ స్ట్రీమింగ్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిందన్నారు. శ్మశానంలో కెమెరాలను ఏర్పాటు చేశామని, ట్రయల్ రన్‌లు త్వరలోనే పూర్తవుతాయని స్పష్టం చేశారు. ఈ వ్యవస్థ త్వరలో అమలులోకి వస్తుందని అన్నారు.ఎవరైనా తమ బంధువుల అంత్యక్రియలను దూరం నుంచే వీక్షించేందుకు వీలుగా వారికి ఒక లింక్, క్యూఆర్ కోడ్ అందిస్తారు. ఒకసారి ఒక అంతిమ సంస్కారాల లైవ్ స్ట్రీమింగ్ మాత్రమే చూసేందుకు వీలవుతుంది. కోజికోడ్ కార్పొరేషన్‌లోని ఆరోగ్య విభాగం ఈ సర్వీస్‌కు సంబంధించిన టైమ్ స్లాట్‌లను కేటాయిస్తుంది. అంత్యక్రియల సమయంలో ప్రత్యక్ష ప్రసారం సక్రమంగా పనిచేస్తోందా లేదా అనే విషయాన్ని కూడా పర్యవేక్షిస్తుంది. కోరిన బంధువులకు అంత్యక్రియల డిజిటల్ రికార్డింగ్‌లను అందించే సదుపాయాన్ని కూడా కార్పొరేషన్ పరిశీలిస్తోంది. ఈ రికార్డింగ్‌లను క్లౌడ్ లేదా పోర్టబుల్ స్టోరేజ్ డివైజ్‌ల ద్వారా షేర్ చేయాలని యోచిస్తోంది. ఈ ప్రాజెక్ట్ తమ ప్రియమైన వారి అంత్యక్రియలకు భౌతికంగా హాజరు కాలేనివారికి కొంత ఊరటనిస్తుందని భావిస్తోంది.కోజికోడ్ కార్పొరేషన్ పరిధిలో నివసిస్తున్న సునీల్ కుమార్ ఈ చొరవను స్వాగతించారు. దూరంగా నివసిస్తూ, తమ వారి అంత్యక్రియలకు వ్యక్తిగతంగా హాజరుకాలేని బంధువులకు ఇది సహాయపడుతుందని అన్నారు. కోజికోడ్ జిల్లా, దాని పరిసర ప్రాంతాలలో ప్రజలు మరణించినప్పుడు వారి మృతదేహాలను స్మృతిపథానికి తీసుకువస్తారని చెప్పారు. "ఈ శ్మశానంలో అంత్యక్రియల లైవ్ స్ట్రీమింగ్ కూడా ప్రారంభం కానుంది. విదేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో ఉండి తమ వారి అంత్యక్రియలకు హాజరుకాలేని వారికి, ఆఖరి చూపు నోచుకోనివారికి ఇది బాగా ప్రస్తుతం మూడు రకాల అంత్యక్రియల సౌకర్యాలు ఉన్నాయి. అవేంటంటే సంప్రదాయ కట్టెల చితి, విద్యుత్ దహన వ్యవస్థ, గ్యాస్ ఆధారిత వ్యవస్థ. ప్రస్తుతం గ్యాస్ ఆధారిత సౌకర్యం ద్వారా ఎక్కువ మంది అంత్యక్రియలు స్మృతిపథంలో జరుగుతున్నాయి. ఈ వ్యవస్థలో దహన సంస్కారానికి 60-90 నిమిషాల సమయం పడుతుంది" అని చెప్పారు.

బాలల భద్రతే లక్ష్యం.. విద్యార్థులకు ట్రాఫిక్ పాఠాలు!

- 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా అవగాహన.. ఉచిత హెల్మెట్లు పంపిణీ
- బాల్యం నుంచే రహదారి భద్రతపై అవగాహన కల్పించాలి: పోలీస్ అధికారులు









హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 14 (పీపుల్స్ న్యూస్)

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రహదారి ప్రమాదాల నివారణ, విద్యార్థుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' (భూతీఅజవ ూశ్రీఅజవ) కార్యక్రమంలో భాగంగా ఖైరతాబాద్ ట్రాఫిక్ జోన్ పరిధిలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడంతో పాటు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు.హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ మహేష్ మురళీధర్ భగవత్, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) డి. జోయల్ డేవిస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ డీసీపీ-1 అవినాష్ కుమార్, ఖైరతాబాద్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ ఎస్. మోహన్ కుమార్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.సైఫాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ ఎన్. సైదిరెడ్డి ఆధ్వర్యంలో లియో పాఠశాల విద్యార్థులకు రహదారి భద్రత, ట్రాఫిక్ సిగ్నళ్ల ప్రాముఖ్యతను వివరించి హెల్మెట్లు పంపిణీ చేశారు. పంజాగుట్ట పరిధిలో ఇన్‌స్పెక్టర్ పి.వి. రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో అన్సారీ మంజిల్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాదచారుల భద్రత, రహదారి నియమాలపై అవగాహన కల్పించారు.

అదేవిధంగా అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ ఆర్. మధుసూదన్ ఆధ్వర్యంలో జీపీఓ సర్కిల్ వద్ద విద్యార్థులకు క్షేత్రస్థాయిలో ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించి హెల్మెట్లు అందజేశారు. సుల్తాన్ బజార్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ ఎన్. సిద్ధార్థ్ నాయక్ ఆధ్వర్యంలో కేశవ్ మెమోరియల్ పాఠశాల విద్యార్థులకు సురక్షిత ప్రయాణం, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో పిల్లలు, తల్లిదండ్రులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, చిన్నతనం నుంచే రహదారి భద్రతపై అవగాహన పెంపొందించుకుంటే ప్రమాదాలను గణనీయంగా నివారించవచ్చని తెలిపారు.

మైనర్ డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలకు ఆహ్వానమే!

- బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ట్రాఫిక్ పోలీసుల అవగాహన
- 160 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 14 (పీపుల్స్ న్యూస్)

మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి నిర్లక్ష్యపు చర్యలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలవు తున్నాయని, చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవాలని కుల్సుంపుర ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులకు సూచించారు.బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 14న కుల్సుంపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే అనర్థాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు.వాహనాలు నడిపే వయసు రాకముందే డ్రైవింగ్ చేయడం చట్టవిరుద్ధమని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని పోలీసులు హెచ్చరించారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని సూచించారు.

160 మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ.

అవగాహన కార్యక్రమం అనంతరం దాత కృష్ణారెడ్డి సహకారంతో పదో తరగతి చదువుతున్న 160 మంది విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షల సన్నద్ధత కోసం పరీక్ష ప్యాడ్లు, పెన్ పౌచ్‌లను పంపిణీ చేశారు. విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుల్సుంపుర ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు రెహమాన్, హరీశ్వర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. రుక్మిణి దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'భారతదేశ ఆణిముత్యం'- నెహ్రూ జయంతి వేళ రాహుల్ నివాళులు

న్యూఢిల్లీ:



భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. నెహ్రూ 'భారతదేశపు ఆణిముత్యం' అని రాహుల్? అభివర్ణించారు. ఆధునిక, శాస్త్రీయ, ప్రగతిశీల, ఆత్మవిశ్వాసం గల భారతదేశం కోసం ఆయన కన్న కల నేటికీ స్ఫూర్తిగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రగతిశీల, సమ్మిళిత దేశ నిర్మాణం కోసం నెహ్రూ చూపిన మార్గమే తమ పార్టీ ప్రయత్నాలకు దిశానిర్దేశం చేస్తోందని తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు."భారతదేశపు మొదటిప్రధాన మంత్రి, 'భారత రత్నం' పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయనకు వినమ్ర నివాళులు. స్వాతంత్ర్యం వారికి అంతిమ గమ్యం కాదు. అది దేశం చేపట్టిన కొత్త ప్రయాణంలో ఒక మైలురాయి మాత్రమే. స్వరాజ్యం అంటే కేవలం అధికారం కాదు, దేశ భవిష్యత్తులో ప్రతి పౌరుడి భాగస్వామ్యం, బాధ్యత. వారి దృష్టిలో భారతదేశం ఒక అన్వేషణ, ఒక గొప్ప భావన వైవిధ్యమే బలం, ప్రజాస్వామ్యమే విశ్వాసం, సమానత్వమే పునాదిగా కలిగిన దేశం. ఆధునిక, శాస్త్రీయ, ప్రగతిశీల, ఆత్మవిశ్వాసం గల భారతదేశం కోసం వారు కన్న కల నేటికీ మనకు స్ఫూర్తినిస్తోంది. అటువంటి భారతదేశాన్ని నిర్మించేందుకు మనం చేసే కృషే వారికి ఇచ్చే నిజమైన నివాళి."- రాహుల్? గాంధీ, కాంగ్రెస్ నాయకుడుఇదిలా ఉండగా, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా నెహ్రూను "విప్లవకారుడు, దార్శనికుడు, నిర్మాత"గా అభివర్ణించారు. "జవహర్‌లాల్ నెహ్రూ ఒక అసాధారణ వ్యక్తి, ఒక విప్లవకారుడు, , దూరదృష్టి కలవాడు, దేశ నిర్మాత. ఆయన మరణించి అరవై సంవత్సరాలకు పైగా గడిచినా, మన రాజ్యాంగాన్ని, మన ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలనుకునే వారు నేటికీ ఉన్నారు. వారు ఆయనపై విమర్శలు చేస్తుండటమే, భారతదేశం పట్ల ఆయనకు ఉన్న అచంచల నిబద్ధతకు నిదర్శనం. మన దేశం పట్ల ఆయనకున్న ప్రేమ మనందరికీ ఎల్లప్పుడూ మార్గదర్శకం కావాలి" అని ఎక్స్?లో పోస్ట్? చేశారు.నెహ్రూకు ఖర్గే నివాళికాగా నెహ్రూ దూరదృష్టితో కూడిన ఆలోచన, బలమైన నాయకత్వం, అచంచలమైన సంకల్పం భారతదేశ సామాజిక, రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేశాయని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గుర్తుచేసుకున్నారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్? చేశారు. ఖర్గే జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "భారతదేశ స్వాతంత్ర్యం తర్వాత బలమైన, ఆధునిక, ప్రజాస్వామ్య, ప్రగతిశీల దేశానికి పునాది వేసిన చరిత్రాత్మక కృషి చేసిన దేశపు మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను" అని ఆయన అన్నారు.నెహ్రూకు ప్రజాస్వామ్యం, సమానత్వం, లౌకికవాదం, శాస్త్రీయ ఆలోచనా విధానంపై ప్రగాఢ విశ్వాసం ఉందని, అలాగే ఆయనకు పిల్లలంటే ప్రత్యేక అనురాగం ఉండేదని ఖర్గే చెప్పారు. "ఆయనకు ప్రజాస్వామ్యం, సమానత్వం, లౌకికవాదం, శాస్త్రీయ ఆలోచనా విధానంపై ప్రగాఢ విశ్వాసం ఉండేది. వివక్ష లేకుండా ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు లభించే, అందరూ ఐక్యత, సౌభ్రాతృత్వం, జాతీయ ప్రయోజనాల స్ఫూర్తితో ముందుకు సాగే భారతదేశాన్ని ఆయన ఎప్పుడూ కలలు కనేవారు" అని ఆయన అన్నారు.

ఒక్క విషయానికి 'అవును' అంటే.. అన్నింటికీ అంగీకారం కాదు!

- సమ్మతి అనేది స్పష్టమైనదై ఉండాలి.. మౌనాన్ని అంగీకారంగా భావించొద్దు: చారు సిన్హా ఐపీఎస్
- #StandWithHer వేదికగా వ్యక్తిగత హక్కులు, మహిళల స్వేచ్ఛపై చర్చ
- అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో తొమ్మిదో విడత చర్చా కార్యక్రమం





హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 14 (పీపుల్స్ న్యూస్)

ఒక విషయానికి అంగీకారం తెలిపినంత మాత్రాన ప్రతి విషయానికీ అంగీకరించినట్లు కాదని, వ్యక్తిగత స్వేచ్ఛ, హద్దులు, నిర్ణయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఏసీబీ, సీఐడీ, మహిళా భద్రత విభాగాల డీజీ చారు సిన్హా ఐపీఎస్ స్పష్టం చేశారు. మౌనాన్ని అంగీకారంగా భావించడం సరికాదని, సమ్మతి అనేది స్పష్టంగా, స్వచ్ఛందంగా వ్యక్తం కావాలని పేర్కొన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా నవంబర్ 14న హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 'ఎవ్రీడే కన్సెంట్, డిజైర్ అండ్ మ్యూచువల్ డెసిషన్ మేకింగ్' (రోజువారీ జీవితంలో సమ్మతి, వ్యక్తిగత ఇష్టం, పరస్పర నిర్ణయాలు) అనే అంశంపై తొమ్మిదో విడత చర్చా కార్యక్రమం నిర్వహించారు.ఈ చర్చలో ప్రభుత్వ పరిపాలన, జర్నలిజం, సినిమా, విద్యారంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని వ్యక్తిగత హక్కులు, పరస్పర గౌరవం, మహిళల స్వేచ్ఛ, సమ్మతి ప్రాముఖ్యతపై అభిప్రాయాలు పంచుకున్నారు.

మౌనం అంగీకారం కాదు.. ఒత్తిడితో కూడిన సమ్మతి కూడా కాదు!

ఈ సందర్భంగా చారు సిన్హా మాట్లాడుతూ, ఎదుటివారి ఇష్టాన్ని అడిగి తెలుసుకోవాలే తప్ప ఊహించుకోకూడదని అన్నారు. ఒక విషయానికి చెప్పిన 'అవును' మరో విషయానికి కూడా అంగీకారమని భావించరాదని స్పష్టం చేశారు. గతంలో అంగీకరించినా, పరిచయం ఉన్నా వ్యక్తికి తన నిర్ణయాన్ని మార్చుకునే హక్కు ఉంటుందని తెలిపారు. భయం, ఒత్తిడి, అపరాధ భావన లేకుండా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే వాతావరణం కల్పించాలని సూచించారు.

సామాజిక ఆలోచనా విధానంలో మార్పు రావాలి.

రచయిత, సినీ దర్శకుడు హసిత్ గోలి మాట్లాడుతూ, వ్యక్తిగత ఇష్టాలను స్పష్టంగా వ్యక్తం చేయడం ప్రతి ఒక్కరికీ అవసరమని అన్నారు. మౌనాన్ని అంగీకారంగా భావించే సామాజిక ధోరణి మారాలని అభిప్రాయపడ్డారు.హైదరాబాద్ విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థిని గాధ మాట్లాడుతూ, ముఖ్యంగా మహిళలు తమకు ఇష్టం లేని విషయాలకు 'నో' చెప్పలేని పరిస్థితులకు సామాజిక కట్టుబాట్లు కారణమవుతున్నాయని వివరించారు. నిజంగా ఇష్టంతోనే అంగీకరిస్తున్నారా? లేక సమాజం, పరిస్థితుల ఒత్తిడితో అంగీకరిస్తున్నారా? అనే అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.రచయిత, సినీ దర్శకుడు రామ్ జగదీష్ మాట్లాడుతూ, సమ్మతికి చట్టపరమైన పరిమితులు కూడా ఉంటాయని గుర్తుచేశారు. బాలల రక్షణ కోసం రూపొందించిన పోక్సో చట్టం ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, వ్యక్తిగత హద్దులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు.

ఎప్పుడైనా నిర్ణయం మార్చుకునే హక్కు ఉంటుంది.

సీనియర్ జర్నలిస్ట్, చర్చా కార్యక్రమ నిర్వాహకురాలు ఉమా సుధీర్ మాట్లాడుతూ, ఒకసారి అంగీకరించినంత మాత్రాన అది శాశ్వత అంగీకారం కాదని తెలిపారు. ఏ దశలోనైనా వ్యక్తి తన నిర్ణయాన్ని మార్చుకునే హక్కు కలిగి ఉంటారని వివరించారు.ది హిందూ జర్నలిస్ట్ అభినయ్ దేశ్‌పాండే మాట్లాడుతూ, పురుషత్వంపై సమాజంలో ఉన్న మూసధోరణులను ప్రశ్నించారు. ఎదుటివారి అభిప్రాయాలను గౌరవించడం, వారి ఇష్టాన్ని తెలుసుకోవడం నిజమైన వ్యక్తిత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.హైదరాబాద్ విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థిని డెబోమిత మాట్లాడుతూ, మహిళల 'నో'ను దాచిన 'యెస్'గా భావించే ధోరణి ప్రమాదకరమని అన్నారు. మహిళ చెప్పే ప్రతి మాటను, నిర్ణయాన్ని ఉన్నది ఉన్నట్లుగా గౌరవించాలని స్పష్టం చేశారు.

సమానత్వ సమాజమే లక్ష్యం.

కార్యక్రమం ఏడాది పాటు కొనసాగనున్న ప్రచార ఉద్యమం. ప్రతి నెలా ఒక ప్రత్యేక అంశంపై చర్చలు నిర్వహిస్తూ లింగ సమానత్వం, వ్యక్తిగత గౌరవం, హక్కులపై అవగాహన పెంపొందించడం దీని ప్రధాన లక్ష్యం.ఈ చర్చా కార్యక్రమం ద్వారా సమ్మతి అనేది ఒకసారి తెలిపే అంగీకారం మాత్రమే కాదని, ప్రతి సందర్భంలోనూ స్వేచ్ఛగా, స్పష్టంగా వ్యక్తం కావాల్సిన హక్కు అని వక్తలు పునరుద్ఘాటించారు. పరస్ప

కాలుష్యంతో భారత్‌కు రూ.25 లక్షల కోట్ల నష్టం! పడిపోతున్న పంటల దిగుబడి



కాలుష్య కోరల్లో చిక్కుకుని 2024లో భారత ఆర్థిక వ్యవస్థ ఏకంగా 260 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసిందని 'దాల్‌బర్గ్ అడ్వైజర్స్-క్లీన్ ఎయిర్ ఫండ్' తాజా నివేదిక వెల్లడించింది. ఇది దేశ జీడీపీలో దాదాపు 6 శాతానికి సమానం. 2030 నాటికి ్రపీవీ 2.5 కాలుష్యాన్ని 20 శాతం మేర తగ్గించగలిగితే 85 బిలియన్ డాలర్ల నష్టాన్ని నివారించవచ్చని నివేదికలు అంచనా వేశాయి. వాయు కాలుష్యం కారణంగా ఉద్యోగుల ఉత్పాదకతపై తీవ్ర ప్రభావం పడుతోంది. దగ్గు, ఊపిరి ఆడకపోవడం, తలనొప్పి, అలసట ఉన్నప్పటికీ ఉద్యోగులు ఆఫీసులకు వెళ్లి పనిచేస్తున్నారు. దీన్ని 'ప్రెజెంటీజం'గా నిపుణులు పేర్కొంటున్నారు.

కాలుష్య అనారోగ్యాలతో భారీగా పడిపోతున్న ఉద్యోగుల ఉత్పాదకత

అనారోగ్యంతో ఇలా పనిచేయడం వల్ల ఉద్యోగుల పనితీరు, ఉత్పాదకత 8 నుంచి 10 శాతం మేర పడిపోతోందని నివేదిక పేర్కొంది. 2019లో ప్రెజెంటీజం వల్ల 24 బిలియన్ డాలర్లు నష్టం రాగా అనారోగ్యంతో ఉద్యోగులు సెలవు పెట్టడం వల్ల మరో 6 బిలియన్ డాలర్ల నష్టాన్ని మూటగట్టుకున్నాయి. బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే నిర్మాణ కార్మికులు, డెలివరీ బాయ్స్, రవాణా సిబ్బంది ఈ కాలుష్యంతో మరింత ఇబ్బందులు పడుతున్నారు.

2019లో కాలుష్యం వల్ల భారత్‌లో 1.67 మిలియన్ల మంది మృతి

మరోవైపు కాలుష్యం వల్ల శ్వాసకోశ సమస్యలు, గుండె జబ్బులు, బ్రెయిన్ స్ట్రోక్, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు ఎక్కువ అవుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. 2019లో వాయు కాలుష్యం కారణంగా భారత్‌లో 1.67 మిలియన్ల మంది ప్రాణాలు కోల్పోయారు. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లో ఈ భారం ఎక్కువగా ఉందగా తలసరి ఆర్థిక నష్టంలో దిల్లీ అగ్రస్థానంలో నిలిచింది. కాలుష్యం తీవ్రంగా ఉండే రోజుల్లో ప్రజలు బయటకు రాకపోవడంతో రెస్టారెంట్లు, షాపింగ్ మాల్స్, పర్యాటకం వంటి రంగాలు తీవ్రంగా నష్టపోతున్నాయి.

ఓజోన్ కాలుష్యంతో పడిపోతున్న వరి, గోధుమ పంటల దిగుబడి

అటు వ్యవసాయం పైనా కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతోంది. వాహనాలు, పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్య కారకాలు సూర్యరశ్మితో కలిసి ఏర్పడే గ్రౌండ్-లెవల్ ఓజోన్ వల్ల పంటల దిగుబడి దారుణంగా పడిపోతోంది. ఓజోన్ కాలుష్యం వల్ల 2020లో వరి దిగుబడి 11.46 మిలియన్ టన్నులకు పడిపోయింది. సుమారు 2.92 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లినట్లు ఓ అధ్యయనం తేల్చింది. ఇండో-గంగా మైదానంలో గోధుమల ఉత్పత్తి సైతం భారీగా పడిపోయింది. ఈ కాలుష్య నష్టాల నుంచి బయటపడాలంటే ఎలక్ట్రిక్ మొబిలిటీ, పునరుత్పాదక ఇంధనం, వ్యర్థాల నిర్వహణ, క్లీనర్ కుకింగ్ ఫ్యూయల్స్ వంటి రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించాలని నిపుణులు సూచిస్తున్నారు.

'తీవ్రమైన' స్థాయికి దిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాయు నాణ్యత

ఇదిలాఉండగా, దిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాయు నాణ్యత 'పేలవమైన' స్థాయి నుంచి 'తీవ్రమైన' స్థాయికి పడిపోయింది. దట్టమైన పొగమంచు, తగ్గుతున్న ఉష్ణోగ్రతల మధ్య దిల్లీ సగటు వాయు నాణ్యత సూచీ గడిచిన 24 గంటల్లో 82 పాయింట్లు పెరిగి 403కి చేరింది. ఈ ఏడాది జనవరి 19 తర్వాత దిల్లీలో కాలుష్యం ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. రాజధానిలో మొత్తం 59 మానిటరింగ్ స్టేషన్లలో 32 కేంద్రాల్లో వాయు నాణ్యత తీవ్రమైన కేటగిరీలోనే కొనసాగుతోంది. ఐఐటీ దిల్లీ, చాందిని చౌక్, నార్త్ క్యాంపస్‌లలో ఏక్యూఐ ఏకంగా 480 దాటింది. బురారీ, ఐటీవో, జేఎన్‌యూలలోనూ ఏక్యూఐ 450 పాయింట్లు దాటేసింది. గాలిలో అతిసూక్ష్మ ధూళి కణాలైన పీఎం 2.5 సాంద్రత 24 గంటల్లోనే రెట్టింపై క్యూబిక్ మీటరుకు 244 మైక్రోగ్రాములకు చేరింది. విషపూరిత పొగమంచు నేపథ్యంలో వృద్ధులు, చిన్నారులు, నిమోనియా, ఆస్తమా, ఇతర శ్వాసకోశ వ్యాధిగ్రస్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరించారు.

బ్రహ్మోస్ క్షిపణికి పెరుగుతున్న డిమాండ్- ఫిలిప్పీన్స్, వియత్నాం బాటలో మరికొన్ని దేశాలు!



భారతదేశ అమ్ములపొదిలోని అత్యంత శక్తిమంతమైన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణికి అంతర్జాతీయంగా ఆదరణ పెరుగుతోంది. ముఖ్యంగా ఆగ్నేయాసియా దేశాలు ఈ క్షిపణి వ్యవస్థపై ఆసక్తి చూపిస్తున్నాయి. ఇప్పటికే ఫిలిప్పీన్స్ ఈ బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థను అందుకోగా, తాజాగా వియత్నాంతో కూడా భారత్ ఒప్పందం చేసుకుంది. వీటితో పాటు మరికొన్ని ఆగ్నేయాసియా దేశాలు కూడా క్షిపణుల కొనుగోలు కోసం చర్చలు జరుపుతున్నాయి. ప్రస్తుతం ఈ చర్చలు తుది దశకు చేరుకున్నాయి. దీంతో ఆగ్నేయాసియా దేశాల్లో కూడా తన పట్టును వేగంగా విస్తరించుకుంటోంది. ఈ విషయంపై బ్రహ్మోస్ ఏరోస్పేస్ సీఈఓ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జైతీర్థ్ ఆర్. జోషి శుక్రవారం రోజు హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. ప్రస్తుతం బ్రహ్మోస్ మిసైల్ సిస్టమ్‌పై ఆసక్తి ఉన్న పలు దేశాలతో చర్చలు సానుకూలంగా సాగుతున్నాయని జోషి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారిక అనుమతులు లభించిన వెంటనే కొత్త ఎగుమతి ఒప్పందాలు ఖరారవుతాయని ఆయన తెలిపారు.

ఆపరేషన్ సిందూర్‌తో పెరిగిన డిమాండ్‌భారత రక్షణ రంగానికే గర్వకారణమైన బ్రహ్మోస్‌కు ఆపరేషన్ సిందూర్ తర్వాత అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తి మరింత పెరిగింది. అప్పుడే శత్రు స్థావరాలను నేలమట్టం చేసిన ఈ మిస్సైల్ శక్తి గురించి ప్రపంచానికి తెలిసింది. ఇక ఈ ఆపరేషన్ సమయంలో జరిగిన ఆసక్తికర విషయాన్ని జైతీర్థ్ జోషి పంచుకున్నారు. ఆపరేషన్ సిందూర్ కోసం వినియోగించిన కొన్ని క్షిపణులు 10, 15 ఏళ్లు, కొన్ని 20 ఏళ్ల కిందట తయారైనవని, అసలు ఇలాంటి ఆపరేషన్ ఒకటి వస్తుందని అప్పట్లో ఊహించలేదని చెప్పారు. అయినప్పటికీ నిల్వ ఉంచిన పాత క్షిపణుల్ని బయటికి తీసి ప్రయోగించిన వెంటనే అవి ఏమాత్రం తడబడకుండా, లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించాయని జోషి వెల్లడించారు. ఇన్నేళ్ల తర్వాత కూడా అవి అంత సమర్థవంతంగా పనిచేయడానికి ప్రధాన కారణం 'నాన్- డిస్ట్రక్టివ్ టెస్టింగ్' (చీణు) విధానమే అని ప్రశంసించారు.

పాఠశాల యాజమాన్యానికి ఒక చట్టం.. విద్యార్థుల ప్రాణాలకు మరో విలువా?

- యాజమాన్యం ఇచ్చే సమాచారమే నిజమని నమ్ముతున్నారా? విద్యాశాఖ అధికారులకు క్షేత్రస్థాయి వాస్తవాలు కనిపించడం లేదా?
- నిర్మాణ పనుల మధ్య తరగతులు.. చిన్నారుల భద్రతను గాలికొదిలేసినట్టేనా?
- పిల్లల ప్రాణాలతో చెలగాటమా? ప్రమాదం జరిగాక పరుగులు తీస్తారా.. ముందే మేల్కొనరా?
- ఫైర్ సేఫ్టీ ధ్రువపత్రం ఉందా? భవన అనుమతులు ఉన్నాయా? సమాధానం చెప్పాల్సిన బాధ్యత యాజమాన్యానిదే!
- యాజమాన్యం చెప్పిందే వేదం.. అధికారులు చేసేది సంతకాలేనా? తనిఖీలు చేయాల్సిన బాధ్యత మరిచారా?
- రికార్డుల్లో అన్నీ సక్రమమేనా? క్షేత్రస్థాయిలో వాస్తవాలు బయటపడితే బాధ్యత ఎవరిది?
- ఫిర్యాదులు అధికారుల చెవికి చేరడం లేదా? లేక యాజమాన్యం ముందు అధికారుల గొంతు మూగబోయిందా?
- విద్యార్థుల భద్రత కంటే యాజమాన్య ప్రయోజనాలే ముఖ్యమయ్యాయా? విద్యాశాఖ మౌనానికి కారణమేమిటి?
- తప్పుడు సమాచారం సమర్పించినట్లు తేలితే చర్యలు తీసుకుంటారా? లేక మరోసారి నోటీసులతో సరిపెడతారా?
- ప్లే గ్రౌండ్ లేకుంటే ఆటలెక్కడ? కనీస సదుపాయాలు లేకున్నా పాఠశాల నిర్వహణకు అనుమతి ఎలా?
- అధికారుల తనిఖీలు ఎక్కడ? పాఠశాల యాజమాన్యంపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎందుకు కరువైంది?
- చిన్నారుల భద్రతపై నిర్లక్ష్యానికి ఎవరు బాధ్యులు? విద్యాశాఖ అధికారులా.. పాఠశాల యాజమాన్యమా?
- ఫైళ్లు కదలవు.. తనిఖీలు జరగవు.. ఫిర్యాదులకు స్పందన ఉండదు.. ఇదేనా విద్యాశాఖ పనితీరు?
- రేడియంట్ (ఆఎఎచీ) హై స్కూల్ అనుమతులపై బహిరంగ విచారణ జరపాలి.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి!









కుత్బుల్లాపూర్, నవంబర్ 14 (పీపుల్స్ న్యూస్)

చిన్నారుల భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన పాఠశాలే వారి భద్రతకు ప్రశ్నార్థకంగా మారుతోందా? విద్యాబోధన పేరుతో విద్యార్థులను ప్రమాదకర పరిస్థితుల్లో ఉంచుతున్నారా? పాఠశాల యాజమాన్యం సమర్పిస్తున్న వివరాలు వాస్తవాలకు అనుగుణంగా ఉన్నాయా? లేక అధికారుల ముందు ఒక లెక్క.. క్షేత్రస్థాయిలో మరో లెక్క నడుస్తోందా? కుత్బుల్లాపూర్ శ్రీకృష్ణ నగర్‌లోని రేడియంట్ (ఆఎఎచీ) హైస్కూల్ నిర్వహణపై వస్తున్న ఆరోపణలు, ఫిర్యాదులు ఇప్పుడు విద్యాశాఖ అధికారుల పనితీరును నిలదీస్తున్నాయి.

యాజమాన్యం చెప్పిందే వేదమా.. అధికారులు ఎందుకు ప్రశ్నించడం లేదు?

పాఠశాలకు సంబంధించిన అనుమతులు, భవన నిర్మాణ వివరాలు, ఫైర్ సేఫ్టీ ధ్రువపత్రాలు, విద్యార్థుల భద్రతా ఏర్పాట్లపై యాజమాన్యం విద్యాశాఖకు ఏ సమాచారం అందించింది? ఆ సమాచారం వాస్తవమేనా? సమర్పించిన పత్రాలు నిజమైనవేనా? పత్రాల్లో పేర్కొన్న సదుపాయాలు క్షేత్రస్థాయిలో ఉన్నాయా? అనే విషయాలను పరిశీలించాల్సిన బాధ్యత అధికారులపై లేదా? యాజమాన్యం ఇచ్చిన సమాచారాన్ని గుడ్డిగా నమ్మి ఫైళ్లకు ఆమోదం తెలుపుతున్నారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

నిర్మాణపనులమధ్యతరగతులా విద్యార్థుల భద్రతకు భరోసా ఏది?



పాఠశాల భవనంలో నిర్మాణ పనులు కొనసాగుతున్న సమయంలోనే తరగతులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. నిర్మాణ సామగ్రి, విద్యుత్ పరికరాలు, పనులు జరుగుతున్న ప్రాంతాల మధ్య చిన్నారుల రాకపోకలు ఉంటే ప్రమాదం సంభవిస్తే పరిస్థితి ఏమిటి? విద్యార్థులను ప్రమాదకర ప్రాంతాల నుంచి వేరు చేశారా? నిర్మాణ పనులు పూర్తయ్యాయా? భవన వినియోగానికి అవసరమైన అనుమతులు పొందారా? ఈ ప్రశ్నలకు యాజమాన్యం, విద్యాశాఖ అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పాలి.

ఫైర్ సేఫ్టీ లేకుంటే పాఠశాల నిర్వహణ ఎలా?

పాఠశాలలో అగ్నిప్రమాదం సంభవిస్తే వందలాది మంది విద్యార్థుల పరిస్థితి ఏమిటి? అగ్నిమాపక పరికరాలు ఉన్నాయా? అత్యవసర నిష్క్రమణ మార్గాలు అందుబాటులో ఉన్నాయా? ఫైర్ సేఫ్టీ ధ్రువపత్రం ఉందా? సిబ్బందికి అత్యవసర పరిస్థితులపై శిక్షణ ఇచ్చారా? ఇవి సాధారణ ప్రశ్నలు కావు.. చిన్నారుల ప్రాణాలకు సంబంధించిన కీలక అంశాలు. వీటిపై తనిఖీలు చేయకుండా అధికారులు కాలం గడిపేస్తే బాధ్యత ఎవరు వహిస్తారు?

ప్లే గ్రౌండ్ ఎక్కడ? నిబంధనలు యాజమాన్యానికి వర్తించవా?

విద్యార్థులకు ఆటస్థలం ఉందా? క్రీడలకు తగిన సౌకర్యాలు కల్పించారా? తరగతి గదుల్లో గాలి, వెలుతురు, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు ఉన్నాయా? పాఠశాల గుర్తింపు నిబంధనలకు అనుగుణంగా నిర్వహణ సాగుతోందా? పాఠశాల నిర్వహణలో లోపాలు ఉంటే వాటిని గుర్తించి సరిచేయించాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులదే. మరి ఆ బాధ్యతను ఎవరు నిర్వర్తిస్తున్నారు?

అధికారుల కళ్లకు కనిపించడం లేదా.. లేక చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారా?

పాఠశాలపై ఫిర్యాదులు వస్తున్నాయనే ఆరోపణలు ఉన్నప్పటికీ అధికారులు ఎందుకు స్పందించడం లేదు? ఆకస్మిక తనిఖీలు నిర్వహించారా? తనిఖీల నివేదికలు ఏమి చెబుతున్నాయి? లోపాలు గుర్తిస్తే నోటీసులు ఇచ్చారా? చర్యలు తీసుకున్నారా? లేక యాజమాన్యం వివరణలతోనే వ్యవహారాన్ని ముగిస్తున్నారా? ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు విద్యాశాఖ సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

ఉన్నతాధికారులు రంగంలోకి దిగాలి.. బాధ్యులపై చర్యలు తప్పనిసరి!

యాజమాన్యం సమర్పించిన పత్రాల్లో తప్పుడు వివరాలు ఉన్నాయా? ఏవైనా కీలక విషయాలను దాచిపెట్టారా? అధికారులు క్షేత్రస్థాయి వాస్తవాలను పరిశీలించకుండా నిర్లక్ష్యం చేశారా? అనే అంశాలపై ఉన్నతస్థాయి విచారణ జరగాలి. ఆరోపణలు నిజమని తేలితే యాజమాన్యంతో పాటు విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలి.

జిల్లా విద్యాశాఖ అధికారి ఇప్పటికైనా మౌనం వీడాలి!

రేడియంట్ (ఆఎఎచీ) హైస్కూల్‌పై తక్షణమే ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పాఠశాల గుర్తింపు, భవన అనుమతులు, ఫైర్ సేఫ్టీ, నిర్మాణ పనులు, ఆటస్థలం, విద్యార్థుల భద్రతా ఏర్పాట్లపై సమగ్ర నివేదిక విడుదల చేయాలి. అవసరమైతే అగ్నిమాపక శాఖ, సంబంధిత భవన నిర్మాణ అనుమతుల శాఖలతో సంయుక్త తనిఖీలు చేపట్టాలి.

అర్హులైన ప్రతీ ఒక్కరికి పింఛన్ అందజేస్తాం

అచ్చంపేటటౌన్, న వంబరు 14 : నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి పింఛన్లు అందజేస్తా మని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శ నివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో నూతన పిం ఛన్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. నూతన లబ్ధిదారులందరికీ త్వరలోనే పూర్తి స్థా యిలో నగదు అందుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో డీఆర్‌డీఏ పీడీ, మునిసిపల్ కమిషనర్ మురళి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గోపా ల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి గ్రామంలో ఆధు నిక చికిత్సలతో కంటి పొర వైద్య శిబిరం నిర్వ హించడం అభినందనీయమని శిబిరాన్ని ప్రజ లు సద్వినియోగం చేసుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం



మండలంలోని రంగా పూర్‌లో శంకర నేత్రాల యం హైదరాబాద్ వారిచే ఉచిత కంటి పొర వైద్య శిబిరం నిర్వహించగా, ఎమ్మెల్యే ప్రా రంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ క్యామ మల్లయ్య, నిర్వాహకు లు జలందర్‌రెడ్డి, మండ ల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశే ఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

బంగారు బిస్కెట్ ఆశ చూపి.. మహిళ మెడలోని చైన్ కాజేశారు!

- మాయమాటలతో దృష్టి మళ్లించి దోపిడీ.. ముగ్గురు పాత మహిళా నేరస్తుల అరెస్ట్
- 18, 17 కేసుల చరిత్ర ఉన్న నిందితులు.. మరో మహిళపై కూడా పలు కేసుల్లో ప్రమేయం
- వివిధ కేసులకు సంబంధించిన 9 తులాల బంగారం స్వాధీనం



హైదరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో నవంబర్ 14 (పీపుల్స్ న్యూస్)

బంగారు బిస్కెట్ దొరికిందంటూ ఆశ చూపించి అమాయక మహిళలను మాయమాటలతో నమ్మించి వారి ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను కాజేస్తున్న ముగ్గురు పాత మహిళా నేరస్తుల ముఠా ఆటకు లాలాగూడ పోలీసులు చెక్ పెట్టారు. దృష్టి మరల్చి బంగారు ఆభరణాలను అపహరిస్తున్న ముగ్గురు మహిళలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి వివిధ కేసులకు సంబంధించిన మొత్తం 9 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నవంబర్ 5వ తేదీ రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో బాధితురాలు నార్త్ లాలాగూడ కూరగాయల మార్కెట్‌కు కూరగాయలు కొనుగోలు చేసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో 40 నుంచి 45 ఏళ్ల వయసున్న ఓ మహిళ ఆమెతో మాటలు కలిపింది. కొద్దిసేపటి తర్వాత కింద పడి ఉన్న పర్సును చూపిస్తూ అందులో విలువైన వస్తువులు ఉండవచ్చని నమ్మించింది. అదే సమయంలో మరో మహిళ అక్కడికి వచ్చి తన పర్సు పోయిందంటూ వెతుకుతున్నట్లు నటించింది.ఆ పర్సులో ఐదు తులాల బంగారు బిస్కెట్ ఉందని, దానిని ఇద్దరూ పంచుకుందామని బాధితురాలికి ఆశ చూపించారు. అనంతరం మూడో మహిళను కూడా ఈ వ్యవహారంలోకి తీసుకొచ్చి బంగారం అమ్మిస్తానంటూ నమ్మించారు. అయితే బంగారు బిస్కెట్‌ను బాధితురాలి వద్ద ఉంచి, బదులుగా ఆమె మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు గొలుసును తమకు ఇవ్వాలని, మరుసటి రోజు బంగారం విక్రయించిన తర్వాత తిరిగి ఇస్తామని మాయమాటలు చెప్పారు. వారి మాటలు నమ్మిన బాధితురాలు తన బంగారు గొలుసును వారికి అప్పగించింది. వారు అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత ఇచ్చిన ఫోన్ నంబర్ పనిచేయకపోవడంతో తాను మోసపోయినట్లు గుర్తించి లాలాగూడ పోలీసులను ఆశ్రయించింది.

సీసీ కెమెరాలతో గుట్టురట్టు.. లాలాపేట్‌లో పట్టివేత!

బాధితురాలి ఫిర్యాదుతో క్రైమ్ నంబర్ 402/2026 కింద బీఎన్ఎస్ సెక్షన్లు 303(2), 318(2) ప్రకారం కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నేరస్థలంతో పాటు నిందితులు వెళ్లిన మార్గంలోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి, సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించారు. తిరిగి ఇదే తరహా నేరానికి పాల్పడేందుకు వచ్చిన ముగ్గురిని నవంబర్ 13న లాలాపేట్ కల్లు దుకాణం వద్ద అదుపులోకి తీసుకున్నారు.

18, 17 కేసుల చరిత్ర ఉన్న మహిళా నేరస్తులు!

పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో రాజేంద్రనగర్‌కు చెందిన చెల్ల నర్సమ్మ (49)పై గతంలో రాజేంద్రనగర్, నార్సింగి, నిజామాబాద్, షామ్షాబాద్, నారాయణపేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో సుమారు 18 కేసులు నమోదయ్యాయి. బోరబండకు చెందిన వేముల లక్ష్మి (43)పై సనత్‌నగర్, బాలానగర్, నిజామాబాద్, జగిత్యాల, నారాయణపేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో సుమారు 17 కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.మరో నిందితురాలు గోల్కొండ పరిధిలోని హిమాయత్‌సాగర్ వడ్డెర బస్తీకి చెందిన కొమెర అంజలి (45). ఈమెకు యాదగిరిగుట్ట, ఉప్పల్, కుషాయిగూడ, లాలాగూడ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులతో సంబంధం ఉన్నట్లు గుర్తించారు.

జైలు నుంచి విడుదలై మళ్లీ అదే దందా!

మొదటి ఇద్దరు నిందితులు గతంలో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల్లో అరెస్టయి జైలుకు వెళ్లి, 14.03.2026న విడుదలయ్యారు. అనంతరం మళ్లీ ఇదే తరహా నేరాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. లాలాగూడతో పాటు యాదగిరిగుట్ట, ఉప్పల్, కుషాయిగూడ తదితర ప్రాంతాల్లో మహిళల దృష్టి మరల్చి బంగారు ఆభరణాలను అపహరించినట్లు విచారణలో అంగీకరించారని పేర్కొన్నారు.

9 తులాల బంగారం స్వాధీనం.

నిందితుల నుంచి లాలాగూడ కేసుకు సంబంధించిన రెండున్నర తులాల బంగారు గొలుసుతో పాటు ఇతర కేసులకు సంబంధించిన బంగారు గొలుసులను కలిపి మొత్తం 9 తులాల బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నవంబర్ 13న నిందితులను కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు చంచల్‌గూడ మహిళా జైలుకు రిమాండ్‌పై తరలించారు.

పోలీసు బృందానికి ఉన్నతాధికారుల అభినందనలు.

సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ జె. నర్సయ్య పర్యవేక్షణలో, చిలకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి సూచనలతో లాలాగూడ ఇన్‌స్పెక్టర్ బి. రవికిరణ్, దర్యాప్తు అధికారి ఎస్ఐ కె. మమత, క్రైమ్ సిబ్బంది రాజశేఖర్, సంపత్, బాల వెంకటేశ్వర్లు, రాజేందర్, మహేశ్వరి సమర్థంగా దర్యాప్తు నిర్వహించి నిందితులను పట్టుకున్నారు. కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

భక్తులకు గుడ్‌న్యూస్- అయోధ్య-నేపాల్ జనక్‌పూర్ ధామ్ మధ్య వీక్లీ ట్రైన్- పూర్తి వివరాలివే!



న్యూఢిల్లీ:భారత్– నేపాల్ మధ్య సాంస్కృతిక సంబంధాలు, ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మరింత బలోపేతం చేసే దిశగా భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. నేపాల్‌లోని జనక్‌పూర్ ధామ్ నుంచి ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్య కంటోన్మెంట్ వరకు కొత్త వారాంతపు రైలు (వీక్లీ ట్రైన్) సర్వీసును నడిపేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు శనివారం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. రామాయణ ఇతిహాసంతో ముడిపడి ఉన్న ఈ రెండు అత్యంత పవిత్ర క్షేత్రాలను ఈ రైలు అనుసంధానం చేయనుంది. శ్రీరాముడి జన్మస్థలమైన అయోధ్యను, సీతాదేవి జన్మస్థలంగా పూజలందుకునే నేపాల్‌లోని జనక్‌పూర్ ధామ్‌ను ఈ రైలు మార్గం నేరుగా కలుపుతుంది. రైల్వే శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం ఈ ట్రైన్ వారానికి ఒకసారి నడుస్తుంది. ప్రతి శనివారం నేపాల్‌లోని జనక్‌పూర్ ధామ్ నుంచి బయలుదేరుతుంది. మొత్తం 604 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. బిహార్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు ముఖ్య పట్టణాలు, నగరాల మీదుగా ఈ రైలు వెళ్తుంది. తిరుగు ప్రయాణంలో ప్రతి సోమవారం అయోధ్య కంటోన్మెంట్ నుంచి బయల్దేరుతుంది.జనక్‌పూర్ ధామ్, అయోధ్య కంటోన్మెంట్ టెర్మినల్ స్టేషన్లతో పాటుగా మార్గమధ్యలో జయనగర్, మధుబనీ, శిషో, సీతామర్హి, రక్సాల్, నర్కటియాగంజ్, గోరఖ్‌పూర్, బస్తీ, మన్కాపూర్, అయోధ్య ధామ్ స్టేషన్లలో ఈ ట్రైన్ ఆగుతుంది. రైల్వే శాఖ ప్రకటనలో ప్రయాణ దూరాన్ని సుమారు 604 కిలోమీటర్లుగా పేర్కొనగా, ప్రతిపాదిత మార్గం దాదాపు 464 కిలోమీటర్లుగా ఉంది. ఈ నూతన రైలు సర్వీస్ ప్రారంభం కావడం వల్ల ఇరు దేశాల మధ్య రాకపోకలు సాగించే పర్యాటకులు, భక్తులు, ఇంకా సాధారణ ప్రయాణికులకు ప్రయాణం మరింత సులభతరం అవుతుందని రైల్వే మంత్రిత్వ శాఖ పేర్కొంది. ముఖ్యంగా అయోధ్య–జనక్‌పూర్ ధామ్ మధ్య ఆధ్యాత్మిక యాత్రలు చేసే వారికి ఇదెంతో ప్రయోజనకరంగా ఉండనుంది.

ఆధ్యాత్మిక పర్యాటకానికి, ఆర్థిక వ్యవస్థకు ఊతం

ఈ కొత్త రైలు సర్వీస్ భక్తులు, పర్యాటకులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండనుంది. 'రామాయణ సర్క్యూట్' పర్యాటకాన్ని ప్రోత్సహించడమే కాకుండా, విద్య, వ్యాపారం, కుటుంబ అవసరాల కోసం ప్రయాణించే వారికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఇంకా ఈ కొత్త ట్రైన్ సర్వీస్ అందుబాటులోకి రావడం వల్ల ఆయా మార్గాల్లోని టూరిజం ఆపరేటర్లు, హోటళ్లు, స్థానిక వ్యాపారులు, సంప్రదాయ హస్తకళాకారులకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని రైల్వే శాఖ తెలిపింది. బిహార్– నేపాల్ సరిహద్దు ప్రాంతాల ప్రజల మధ్య సామాజిక, ఆర్థిక సంబంధాలు కూడా మరింత బలపడతాయని పేర్కొందిఇప్పటికే ట్రయల్ రన్ కంప్లీట్ఇది భారత్– నేపాల్ అంతర్జాతీయ సరిహద్దును దాటే రైలు కావడంతో కస్టమ్స్, ప్రయాణికుల భద్రతా తనిఖీలపై ఇరు దేశాల అధికారులు సమన్వయం చేసుకుంటున్నారు. ఈ రైలు సర్వీసును ప్రారంభించే విషయమై ఇరు దేశాల కస్టమ్స్, ఇమిగ్రేషన్, భద్రతా అధికారులు గతంలోనే బిహార్‌లోని జయనగర్ రైల్వే స్టేషన్‌లో సమావేశమై చర్చించారు. నేపాల్ భూభాగంలో నేపాల్ భద్రతా సంస్థలు, భారత భూభాగంలో భారత భద్రతా సంస్థలు ప్రయాణికుల భద్రతను పర్యవేక్షించేలా సూత్రప్రాయంగా అంగీకారం కూడా కుదిరింది. ఈ నెల ప్రారంభంలోనే 17 బోగీలతో కూడిన భారతీయ ట్రైన్ (ఔఖూ– 4ణ 40370) జయనగర్ నుంచి కుర్తా వరకు ట్రయల్ రన్‌ను కూడా విజయవంతంగా పూర్తి చేసింది.ఈ సందర్భంగా నేపాల్ రైల్వే (జనక్‌పూర్) మేనేజింగ్ డైరెక్టర్ పరిబేష్ పరాజులి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతానికి భారతీయ రైల్వేనే ఈ ట్రైన్‌ను నిర్వహిస్తోందని అన్నారు. టికెట్ ధరలు, ప్రయాణికులకు అందించే సౌకర్యాలను కూడా భారతీయ రైల్వేనే నిర్ణయిస్తుందని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో సొంతంగా నడిపే వనరులు సమకూరిన తర్వాత తాము కూడా బాధ్యతలు తీసుకుంటామని వివరించారు. ప్రస్తుతానికి వారానికి ఒక రౌండ్ ట్రిప్ ప్లాన్ చేసినా, ప్రయాణికుల రద్దీని బట్టి భవిష్యత్తులో సర్వీసుల సంఖ్యను పెంచుతామని వెల్లడించారు.

హైదరాబాద్‌లో నిషేధిత ఈ-సిగరెట్ల దందా గుట్టురట్టు!

- 'స్మోక్ వాల్ట్'పై టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి.. ఆరుగురు అరెస్ట్
- దుబాయ్ నుంచి అక్రమ సరఫరా.. నగరంలో విచ్చలవిడిగా విక్రయాలు!
- రూ.7.06 లక్షల విలువైన ఈ-సిగరెట్లు, ఇతర సామగ్రి స్వాధీనం.. మరో నిందితుడు పరారీ





హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 14 (పీపుల్స్ న్యూస్)

నిషేధిత ఈ-సిగరెట్ల అక్రమ వ్యాపారంపై హైదరాబాద్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. విదేశాల నుంచి భారీ మొత్తంలో నిషేధిత ఈ-సిగరెట్లను దిగుమతి చేసుకుని నగరంలో రహస్యంగా విక్రయిస్తున్న ముఠా గుట్టును గొల్కొండ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. గుడిమల్కాపూర్ పోలీసులతో కలిసి నానాల్ నగర్‌లోని ఒలివ్ ఆసుపత్రి సమీపంలో ఉన్న 'స్మోక్ వాల్ట్' దుకాణంపై మెరుపు దాడి నిర్వహించి ప్రధాన నిందితుడితో పాటు ఐదుగురు వర్కర్లను అరెస్ట్ చేశారు. మరో నిందితుడు దుబాయ్‌లో ఉన్నట్లు గుర్తించి అతడి కోసం గాలిస్తున్నారు.

దుబాయ్ నుంచి సరుకు.. హైదరాబాద్‌లో అక్రమ విక్రయాలు!.

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. కేరళలోని కాసర్‌గోడ్‌కు చెందిన అబ్దుల్లా అర్షద్ (29) ప్రధాన నిందితుడిగా వ్యవహరిస్తున్నాడు. గతంలో చాక్లెట్లు, హుక్కా ఉత్పత్తుల వ్యాపారం నిర్వహించిన ఇతను 2016లో దుబాయ్ వెళ్లి ఓ ఐటీ సంస్థలో పనిచేశాడు. అనంతరం హైదరాబాద్‌కు వచ్చి గత ఏడాది కాలంగా నానాల్ నగర్, గుడిమల్కాపూర్, మాదాపూర్ ప్రాంతాల్లో 'స్మోక్ వాల్ట్' పేరుతో దుకాణాలు నిర్వహిస్తున్నాడు.ఈ క్రమంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దుబాయ్‌లో ఉన్న తన స్నేహితుడు షరీఫ్‌తో చేతులు కలిపి నిషేధిత ఈ-సిగరెట్ల వ్యాపారానికి తెరలేపినట్లు పోలీసులు తెలిపారు. దుబాయ్ నుంచి భారీ మొత్తంలో ఈ-సిగరెట్లను సరఫరా చేయగా, వాటిని తన వద్ద పనిచేసే సిబ్బంది ద్వారా హైదరాబాద్‌లో వినియోగదారులకు అక్రమంగా విక్రయిస్తున్నట్లు గుర్తించారు.

రూ.7.06 లక్షల సొత్తు స్వాధీనం.

పోలీసుల దాడిలో భారీ మొత్తంలో వివిధ బ్రాండ్లకు చెందిన నిషేధిత ఈ-సిగరెట్లు, రీఫిల్లింగ్ పరికరాలు, లిక్విడ్ బాటిళ్లు, కార్ట్రిడ్జ్‌లు, 1,000 ఓసీబీ రోలింగ్ పేపర్లు, రెండు పేటీఎం స్వైపింగ్ యంత్రాలు, ఏడు మొబైల్ ఫోన్లు, సుజుకి యాక్సెస్ 125 స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం సొత్తు విలువ రూ.7,06,800గా పోలీసులు అంచనా వేశారు.

ఆరుగురు అరెస్ట్.. మరొకరి కోసం గాలింపు.

ప్రధాన నిందితుడు అబ్దుల్లా అర్షద్‌తో పాటు మొహమ్మద్ ఇజాజ్ (20), అబ్బాస్ హషీర్ (22), అబ్దుల్ ముగీర్ (24), మొహమ్మద్ ఆదిల్ (21), అబ్దుల్లా అర్షీద్ (40)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దుబాయ్‌లో నివసిస్తున్న షరీఫ్ ఈ అక్రమ వ్యాపారానికి సరుకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించగా, అతను ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు వెల్లడించారు.

చట్టవిరుద్ధ వ్యాపారంపై పోలీసుల నిఘా.

నిషేధిత ఈ-సిగరెట్ల విక్రయాలు, సరఫరాపై అందిన పక్కా సమాచారంతో గొల్కొండ జోన్ టాస్క్‌ఫోర్స్, గుడిమల్కాపూర్ పోలీసులు సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు. ఈ ఘటనపై గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 376/2026, బీఎన్ఎస్ సెక్షన్ 223తో పాటు పీఈసీ చట్టం-2019లోని సెక్షన్లు 4, 7 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ దాడులను హైదరాబాద్ కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ గొల్కొండ జోన్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్, ఎస్ఐ జి. విజయానంద్ తమ సిబ్బందితో పాటు గుడిమల్కాపూర్ పోలీసులతో కలిసి పర్యవేక్షించారు. ఈ వివరాలను టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ అందే శ్రీనివాసరావు వెల్లడించారు.

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం తుది దశకు చేరుకుంది: జైశంకర్



న్యూఢిల్లీ:భారత్– అమెరికా వాణిజ్య ఒప్పందం గురించి విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందానికి సంబంధించి సుంకాలతో సహా చాలా సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. మిగిలిన కొన్ని అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయని వివరించారు. త్వరలోనే ఈ ఒప్పందం ఖరారు కావొచ్చని వెల్లడించారు. వాణిజ్య ఒప్పందం చర్చలు తుది దశకు చేరుకున్నాయని స్పష్టం చేశారు. మిగిలిన సమస్యలలో చాలా వరకు మన వైపు ఉన్నవి కావని, అమెరికా వైపు నుంచే ఎక్కువ మార్పులు జరగాల్సి ఉందని చెప్పారు. 'హెచ్‌టీ లీడర్‌షిప్ సమ్మిట్'లో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్ ఈ మేరకు మాట్లాడారు.'ఈ ట్రేడ్ డీల్ వల్ల భారత్‌కు కొంత అదనపు ప్రయోజం ఉండాలి'

"వాణిజ్య ఒప్పంద చర్చలు తుది దశకు చేరుకున్నాయి. మిగిలిన సమస్యలలో చాలా వరకు మన వైపు ఉన్నవి కావు. అవి అమెరికా వైపు నుంచే ఎక్కువ మార్పులు జరగాల్సి ఉంది. భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం తుది దశలో ఉంది. ఇది రహస్యమేమీ కాదు. ఒప్పందం చివరి దశలో అందరూ కొంత అసహనంతో ఉండటం సహజమే. భారత్‌కు కావాల్సింది ప్రయోజనకరమైన, సమతుల్యమైన వాణిజ్య ఒప్పందం. ఇది ఇతర సమాన ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే మాకు కొంత అదనపు ప్రయోజనాన్ని కల్పించేలా ఉండాలి. మేము ఆశిస్తున్నది ఇదే. వాణిజ్య ఒప్పందం పూర్తయ్యే సమయానికి అటువంటి స్థితిని చేరుకోవాలనేది మా ఆకాంక్ష. ఈ ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందాన్ని రెండు దేశాల దృష్ట్యా మరింత విస్తృత కోణంలో చూడాలి" అని జైశంకర్ స్పష్టం చేశారు.గతంలో ఆసియా దేశాలతో భారత్ కొన్ని వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని జైశంకర్ తెలిపారు. వాటిలో చాలా దేశాలు భారత్‌కు గట్టి పోటీనిచ్చే ఆర్థిక వ్యవస్థలేనని అభిప్రాయపడ్డారు. ఆ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ద్వారా ఆశించిన ప్రయోజనాలు తమకు దక్కలేదని అసహనం వ్యక్తం చేశారు. కానీ గత కొన్నేళ్లుగా ఇండియా కుదుర్చుకున్న ఒప్పందాలను గమనిస్తే, అవి చాలా లోతుగా ఆలోచించి, వ్యూహాత్మకంగా, ఆర్థిక కోణంలో సమగ్రంగా అంచనా వేసిన తర్వాతే రూపొందించినవి తన అభిప్రాయమని చెప్పారు. భారత్‌కు అమెరికా అతిపెద్ద మార్కెట్ అని, ఆ దేశంతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడం ఇండియాకు ఎంతో ప్రయోజనకరమని అన్నారు.అమెరికాతో ఒప్పందం వల్ల భారత్‌కు మేలు : జైశంకర్"ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికా భారత్‌కు అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. కాబట్టి అటువంటి దేశంతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడం భారత్‌కు కచ్చితంగా ప్రయోజనకరమే. అమెరికా విషయానికి వస్తే అధ్యక్షుడు ట్రంప్ తమ దేశ మార్కెట్లను మెరుగుపరచుకోవడానికి అనేక ద్వైపాక్షిక ఒప్పందాలను కుదుర్చుకోవాలని చూస్తున్నారు. ఇప్పుడు అసలు సవాల్ ఏమిటంటే ఇరు పక్షాలకు ఆమోదయోగ్యమైన ఒక మధ్యేమార్గాన్ని కనుగొనడం. ఇది ఏదో అద్భుతంలా, కేవలం సాహసోపేతమైన ఆలోచనలతో లేదా వేగవంతమైన చర్యలతో వెంటనే పూర్తయ్యే పని కాదు. ఎందుకంటే వీటిపైనే ప్రజల ఉపాధి, జీవనోపాధి అవకాశాలు ముడిపడి ఉన్నాయి"

భారీ ట్యాంకర్‌తో ఢీ- 5 అంతస్తుల షిప్ బోల్తా- ప్రయాణికులు అందరూ సేఫ్!



అమెరికా: అమెరికాలోని మిసిసిపీ నదిపై త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ఎనిమిది రోజుల జలవిహారాన్ని ముగించుకుని ఒడ్డున ఆగి ఉన్న ఐదు అంతస్తుల క్రూయిజ్ బోటును ఓ భారీ ట్యాంకర్ బలంగా ఢీకొట్టింది. చూస్తుండగానే క్రూయిజ్ బోటు ఆ నదిలో బోల్తా పడుతుండటంతో ప్రయాణికులంతా ప్రాణభయంతో నీటిలో దూకేశారు. టైటానిక్ సినిమాలోని భయానక దృశ్యాలను తలపించిన ఈ ప్రమాదం నుంచి 180 మంది ప్రయాణికులు, సిబ్బంది మృత్యుంజయులుగా బయటపడ్డారు.అసలేం జరిగిందంటే?అమెరికాలోని న్యూ ఓర్లీన్స్ పోర్టు సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. విహారయాత్ర ముగించుకున్న అమెరికన్ హెరిటేజ్ అనే ఐదు అంతస్తుల క్రూయిజ్ షిప్ ప్రయాణికులను దించేందుకు పోర్టు వద్ద ఆగి ఉంది. అదే సమయంలో 520 అడుగుల పొడవైన అట్లాంటిక్ ఆస్ఫాల్ట్ అనే భారీ ట్యాంకర్ అదుపుతప్పి ఆ క్రూయిజ్ బోటును బలంగా ఢీకొట్టింది. ఆ ధాటికి విహార నౌకలోని అద్దాలు పగిలిపోగా టన్నుల కొద్దీ బరువున్న లోహపు నిర్మాణాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ట్యాంకర్ ఢీకొట్టిన 15 నిమిషాల్లోనే క్రూయిజ్ బోటులోకి వేగంగా నీరు చేరి, ఓవైపు ఒరిగిపోయి నదిలో బోల్తా పడింది.

లైఫ్ జాకెట్లు ధరించి నదిలోకి దూకి

బోటు తిరగబడుతుండటంతో అందులోని ప్రయాణికులు, సిబ్బంది కలిపి 180 మంది భయాందోళనకు గురయ్యారు. కొందరు నీటిలో పడిపోకుండా ఉండేందుకు బాల్కనీ రెయిలింగ్‌లను పట్టుకుని వేలాడగా మరికొందరు లైఫ్ జాకెట్లు ధరించి నదిలోకి దూకేశారు. ఈ దృశ్యాలు టైటానిక్ విలయాన్ని తలపించాయి. వెంటనే అప్రమత్తమైన కోస్ట్ గార్డ్, పోర్టు సిబ్బంది, హార్బర్ పోలీసులు భారీ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. కొట్టుకుపోతున్న ప్రయాణికులను తాళ్ల సాయంతో సమీప నౌకల్లోకి లాగి రక్షించారు. ఈ ఘటనలో 32 మంది గాయపడగా వారిని ఆస్పత్రికి తరలించారు. ఇంతటి పెద్ద ప్రమాదంలో ప్రయాణికులందరూ బయటపడటం అద్భుతమేనని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో ఫోన్లు, గుర్తింపు కార్డుల వంటి కీలకమైన వస్తువులను చాలా మంది ప్రయాణికులు పోగొట్టుకున్నారు.

మరోవైపు, ఈ ఘటనపై న్యూ ఓర్లీన్స్ మేయర్ హెలెనా మోరెనో స్పందించారు. "న్యూ ఓర్లీన్స్ పోర్ట్‌లో లంగరు వేసి ఉన్న క్రూయిజ్ షిప్‌ను ఒక ట్యాంకర్ షిప్ అదుపు తప్పి ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. అలాగే ఎవరూ గల్లంతవ్వలేదు. ఇది నిజంగా మిసిసిపీలో ఒక అద్భుతం అని చెప్పవచ్చు. గాయపడిన 32 మందిని ఆసుపత్రికి తరలించాం. అయితే వారిలో ఎవరికీ ఎటువంటి ప్రాణపాయం లేదు. గాయపడని వారిని సమీపంలోని ఒక ఆడిటోరియంకు తీసుకువచ్చారు. ప్రయాణికులంతా ఉన్నారో లేదో నిర్ధారించుకోవడానికి క్రూయిజ్ అధికారులు హాజరు పట్టికను తనిఖీ చేశారు. బాధితుల వివరాలు సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు" అని న్యూ ఓర్లీన్స్ మేయర్ హెలెనా మోరెనో విలేకరుల సమావేశంలో చెప్పారు.

ట్యాంకర్‌లో స్టీరింగ్ వ్యవస్థ విఫలం కావడం వల్లే !

ఈ ఘటనలో అదృష్టవశాత్తూ మరో పెను విపత్తు తప్పింది. ఆ ట్యాంకర్ క్రూయిజ్ నౌకను కాకుండా అక్కడే ఉన్న ప్రధాన వంతెనను ఢీకొడితే పెద్ద ప్రమాదమే జరిగేదని అధికారులు వివరించారు. ఆ వంతెనపై నిత్యం 1.60 లక్షల వాహనాలు వెళతాయని తెలిపారు. ట్యాంకర్‌లో స్టీరింగ్ వ్యవస్థ విఫలం కావడం వల్లే ప్రమాదం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. ఈ భారీ ట్యాంకర్ రహదారుల నిర్మాణానికి వాడే తారును సరఫరా చేస్తుంటుంది. చైనా స్టేట్ షిప్‌బిల్డింగ్ కార్పొరేషన్‌కు చెందిన ఓ అనుబంధ సంస్థ దీన్ని నిర్వహిస్తోంది. ఈ ప్రమాదంపై స్పందించాలని కోరినప్పటికీ సంస్థ నుంచి ఎలాంటి సమాధానం రాలేదని అమెరికా అధికారులు చెబుతున్నారు.

"మైనర్ల వయోపరిమితిని 16 ఏళ్లకు తగ్గించాలి"- చట్ట సవరణలకు కేరళ హైకోర్టు కీలక సూచన!

నేరాలకు పాల్పడే మైనర్లకు (జువైనల్స్) సంబంధించిన చట్టాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని కేరళ హైకోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం పిల్లలు 16 ఏళ్ల వయసుకే తగినంత పరిణతి (మెచ్యూరిటీ) సాధిస్తున్నారని పేర్కొంది. ఈ క్రమంలో చట్టంతో విభేదించే బాలల వయసు పరిమితిని 16 ఏళ్లకు తగ్గించేలా చట్టసభలు తగిన సవరణలు చేయాలని సూచించింది. ఈ క్రమంలోనే మైనర్ల వయసు పరిమితి 18 నుంచి 16 ఏళ్లకు తగ్గించే అంశాన్ని చట్టసభలు పరిశీలించాలని తెలిపింది.మద్యం విక్రయాలు, సరఫరా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కొల్లంకు చెందిన వినోద్ విక్రమన్ పిళ్లై దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. 23 ఏళ్ల లోపు వారికి మద్యం విక్రయించకుండా, సరఫరా చేయకుండా చర్యలు తీసుకోవాలని, అలాంటి వారు మద్యం సేవించడాన్ని కూడా అరికట్టాలని పిటిషనర్ కోరగా జస్టిస్ ఏ. భదరుద్దీన్ పై వ్యాఖ్యలు చేశారు.మద్యం మత్తులో రోడ్డు ప్రమాదంఇటీవల నెడుంబస్సేరిలో జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదాన్ని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఆ ఘటనలో 18 ఏళ్ల ఓ యువకుడు మద్యం మత్తులో తన మినీ కూపర్ కారుతో స్కూటర్‌ను ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఇక ప్రమాదానికి సంబంధించి ఇప్పటివరకు జరిగిన దర్యాప్తులో ఘటనకు ముందు నిందితుడికి ఎర్నాకులంలోని పలు బార్లలో మద్యం అందించినట్లు తేలింది. దీనికి సంబంధించి అబ్కారీ చట్టం కింద ఎక్సైజ్ శాఖ ఇప్పటికే మూడు బార్లపై కేసులు కూడా నమోదు చేసింది. ఈ నేపథ్యంలోనే కేసులో ప్రధాన నిందితుడైన సుహైల్ సజీవ్‌కు మద్యం సరఫరా చేశారన్న ఆరోపణలపై మూడు బార్ల మేనేజింగ్ డైరెక్టర్లను పిటిషనర్ ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చారు. వీరితో పాటు రాష్ట్ర ప్రభుత్వం, విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ బ్యూరో డైరెక్టర్, ఎక్సైజ్ కమిషనర్‌లను కూడా ప్రతివాదులుగా పేర్కొనడం గమనార్హం.ఇక్కడ కేరళ అబ్కారీ యాక్ట్, 1077లోని సెక్షన్ 15ూ, 15దీ లను పాటించలేదని పిటిషన్‌లో ఆరోపించారు. ఈ సెక్షన్ల ప్రకారం 23 ఏళ్ల లోపు వారికి మద్యం అందకుండా చూడాల్సిన బాధ్యత ఎక్సైజ్ అధికారులపై, లైసెన్స్ పొందిన బార్ యజమానులపై ఉందని తెలిపారు. లైసెన్స్ పొందిన ప్రాంగణాలలో మైనర్లకు విరివిగా మద్యం అందించడం ఆ విధిని నిర్లక్ష్యం చేయడమేనని పిటిషనర్ తరఫున న్యాయవాది జయకృష్ణన్ వాదించారు. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం 16 ఏళ్ల వయసుకే పిల్లల్లో అవగాహన, పరిపక్వత పెరుగుతోందని, ఎన్నో మార్పులు కనిపిస్తున్నాయని అభిప్రాయపడింది. ప్రస్తుత పిల్లలు, జువైనల్స్‌కు సంబంధించిన నిబంధనల్లో తగిన సవరణలు చేయాల్సిన సమయం వచ్చిందని పేర్కొంది. వారి వయసు పరిమితిని 16 ఏళ్లకు తగ్గించేలా చట్టాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పింది."కొంత కాలంగా ఇలాంటి ఘటనలు ఎన్నో వెలుగులోకి వస్తున్నాయి. అందుకే ఈ పిటిషన్‌పై లోతుగా విచారణ చేయాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా ఈ రోజుల్లో పిల్లలు 16 ఏళ్ల వయస్సు చేరుకునేసరికి తగినంత పరిణతి కనబరుస్తున్నారు. ఈ ధోరణిని దృష్టిలో ఉంచుకొని 'జువైనల్స్ అలాగే చట్టంతో విభేదించే బాలలకు' సంబంధించిన చట్టాల్లో వయసు పరిమితిని 16 ఏళ్లకు తగ్గించేలా శాసన సభలు తగిన సవరణలు చేయడానికి ఇదే సరైన సమయం."- జస్టిస్ ఎ. భదరుద్దీన్, కేరళ హైకోర్టు జడ్జిఎక్సైజ్ కమిషనర్‌కు ఆదేశాలుమద్యం మత్తులో జరిగే ప్రమాదాల నుంచి ప్రజల్ని రక్షించడానికి 'కేరళ అబ్కారీ చట్టం' నిబంధనలు సమర్థంగా అమలవుతున్నాయా లేదా అంశంపైనా హైకోర్టు దృష్టి సారించింది. ప్రజల భద్రతకు ముప్పు కలగకుండా మద్యం విక్రయాలు, సరఫరాపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో వివరించాలని, నిబంధనల్ని మరింత కఠినంగా అమలు చేయాలని కోర్టు ఈ సందర్భంగా ఎక్సైజ్ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ చట్టం అమలు కోసం జారీ చేసిన ఆదేశాలు, వాటిని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి సూచనలతో కూడిన నివేదికను కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను కేరళ హైకోర్టు నవంబర్ 24వ తేదీకి వాయిదా వేసింది.

కోమటికుంట చెరువు ఆక్రమణలపై హైకోర్టు కొరడా!

- వాసవి ఇన్‌ఫ్రా 8, 9 బ్లాకులపై రీ-సర్వేకు రంగం సిద్ధం
- HMDA, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలకు 10 రోజుల గడువు.. రికార్డులు ఇవ్వకుంటే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరిక
- తదుపరి విచారణ నవంబర్ 25కు వాయిదా





కుత్బుల్లాపూర్ : నవంబర్ 14 (పీపుల్స్ న్యూస్)

చెరువుల పరిరక్షణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులకు తెలంగాణ హైకోర్టు గట్టి హెచ్చరికలు జారీ చేసింది. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి పరిధిలోని కోమటికుంట చెరువు (Lake ID: 2822) ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఆక్రమణలు జరిగాయన్న ఆరోపణలపై కీలక ఆదేశాలు వెలువరించింది. వాసవి ఇన్‌ఫ్రా నిర్మాణ సంస్థకు చెందిన 8, 9 బ్లాకుల విషయంలో చెరువు హద్దులను పునఃపరిశీలించి రీ-సర్వే నిర్వహించేందుకు అవసరమైన భూ రికార్డులను పది రోజుల్లోగా న్ణ=ూూకు అందించాలని సంబంధిత శాఖలను ఆదేశించింది.

కోర్టు ఆదేశాలు అమలు చేయడంలో జాప్యమెందుకు?

ఈ వ్యవహారంలో పిటిషనర్ ఆకుల సతీష్ తరఫున న్యాయవాది శ్రావణ్ కుమార్ రెడ్డి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలు కావడంలో జాప్యం జరుగుతోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. చెరువు పరిరక్షణ కోసం న్యాయపోరాటం కొనసాగిస్తున్నారు.గతంలో జ్యో.చీశే.35954 శీట 2024లో 07-07-2025న ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం న్ణ=ూూ మూడు నెలల్లోగా నవీణూూ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల సమన్వయంతో చెరువుకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, ప్రభావిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి, హద్దులను నిర్ధారిస్తూ రీ-సర్వే పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది.

రికార్డులు ఇవ్వని శాఖలు.. నిలిచిపోయిన రీ-సర్వే!

ఈ క్రమంలో న్ణ=ూూ 23-04-2026న అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), నవీణూూ, ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బాచుపల్లి తహసీల్దార్‌లకు లేఖలు రాసి అవసరమైన భూ రికార్డులు, పత్రాలు, సర్వే నివేదికలను కోరింది. అయితే సంబంధిత శాఖల నుంచి పూర్తి సమాచారం అందకపోవడంతో కోర్టు ఆదేశాల అమలులో జాప్యం జరుగుతోందని న్ణ=ూూ తరఫు న్యాయవాది న్యాయస్థానానికి వివరించారు.

10 రోజుల్లో రికార్డులు ఇవ్వాల్సిందే!

ఈ అంశంపై నవంబర్ 11న జ.జ.చీశే.1690 శీట 2026లో విచారణ చేపట్టిన హైకోర్టు నవీణూూ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కోమటికుంట చెరువుకు సంబంధించిన అవసరమైన పత్రాలు, భూ రికార్డులను పది రోజుల్లోగా న్ణ=ూూకు అందించాలని ఆదేశించింది. నిర్దేశిత గడువులోగా రికార్డులు సమర్పించకపోతే బాధ్యులైన అధికారులపై తీవ్ర చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. తదుపరి విచారణను నవంబర్ 25కు వాయిదా వేసింది.

సేత్వార్, టిప్పన్ ఆధారంగా హద్దులు తేల్చాలి!

కోమటికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ హద్దులను సేత్వార్, టిప్పన్, ఎఫ్‌ఎంబీ, పాత గ్రామ సర్వే మ్యాప్‌ల వంటి అసలు ప్రభుత్వ రికార్డుల ఆధారంగా పారదర్శకంగా నిర్ధారించాలని పిటిషనర్ ఆకుల సతీష్ డిమాండ్ చేస్తున్నారు. వాసవి ఇన్‌ఫ్రాకు చెందిన 8, 9 బ్లాకులతో పాటు చెరువు పరిధిలో ఆక్రమణలు ఉన్నాయన్న ఆరోపణలను కూడా రీ-సర్వేలో పరిశీలించాలని కోరుతున్నారు.ఆక్రమణలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, హైకోర్టు ఆదేశాలను అధికారులు తక్షణమే అమలు చేసి కోమటికుంట చెరువును కాపాడాలని పిటిషనర్ విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా?

హైకోర్టు పది రోజుల గడువు విధించడంతో ఇప్పుడు సంబంధిత శాఖలపై బాధ్యత పెరిగింది. అసలు భూ రికార్డులు ఎప్పుడు అందిస్తారు? రీ-సర్వే ఎప్పుడు పూర్తి చేస్తారు? వాసవి బ్లాక్స్ 8, 9 విషయంలో ఆక్రమణ ఆరోపణలపై వాస్తవాలు ఎప్పుడు వెలు గులోకి వస్తాయి? అన్నది చర్చనీయాంశంగా మారింది. నవం బర్25న జరిగే తదుపరి విచారణపై స్థానికుల్లో ఆసక్తి నెలకొంది.

పారిశుధ్యంపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక దృష్టి!

- కూకట్‌పల్లి సర్కిల్--52లో పది రోజుల పారిశుధ్య కార్యక్రమం
- కైతలాపూర్, బాలాజీనగర్‌లో రెండో రోజు విస్తృతంగా శుభ్రత పనులు
- చెత్త పేరుకుపోయే ప్రాంతాల గుర్తింపు.. నిర్మాణ వ్యర్థాల తొలగింపునకు ప్రత్యేక చర్యలు





కూకట్‌పల్లి, నవంబర్ 14 (పీపుల్స్ న్యూస్)

పరిసరాల పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) చేపట్టిన పది రోజుల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం కూకట్‌పల్లి సర్కిల్--52 పరిధిలో కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు కైతలాపూర్, బాలాజీనగర్ వార్డుల్లో మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది విస్తృతంగా శుభ్రత పనులు చేపట్టారు.

ఇళ్ల నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడంతో పాటు రహదారులపై పేరుకుపోయిన దుమ్ము, చెత్తాచెదారాన్ని తొలగించారు. చెత్త పేరుకుపోయే ప్రాంతాలను (GVPs) గుర్తించి శుభ్రం చేశారు. రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో అక్రమంగా చెత్త వేయకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

నిర్మాణ వ్యర్థాల తొలగింపునకు ప్రాధాన్యం.

నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలు (C&D Waste) రోడ్లపై పేరుకుపోకుండా వాటిని ప్రత్యేకంగా తొలగించే చర్యలు చేపట్టారు. ఖాళీ స్థలాలు, రహదారుల పక్కన ఉన్న అపరిశుభ్ర ప్రాంతాలను శుభ్రం చేశారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా పారిశుధ్య సిబ్బంది అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, క్షేత్రస్థాయి సిబ్బంది చురుగ్గా పాల్గొని ఆయా ప్రాంతాల్లో పరిశుభ్రత పనులు నిర్వహించారు.

ప్రజలు సహకరించాలి: డిప్యూటీ కమిషనర్.

పది రోజుల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం రానున్న రోజుల్లోనూ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. చెత్త పేరుకుపోయే ప్రాంతాలను పూర్తిస్థాయిలో తొలగించి, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

ఇళ్లలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని, రోడ్ల పక్కన చెత్త వేయకూడదని కూకట్‌పల్లి సర్కిల్--52 డిప్యూటీ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వాణిజ్య సంస్థలు, నిర్మాణ సంస్థలు కూడా మున్సిపల్ నిబంధనలు పాటిస్తూ పారిశుధ్య కార్యక్రమానికి సహకరించాలని కోరారు.

ప్రభుత్వ భూములపై కబ్జాదారుల కన్ను.. హైడ్రా కంచెతో అక్రమార్కుల ఆశలపై నీళ్లు!

- చెరువు బఫర్‌జోన్‌ను కబళించాలనే కబ్జా కుట్రలకు చెక్.. హైడ్రా దెబ్బకు ఆక్రమణదారుల్లో గుబులు!
- ప్రభుత్వ భూమి మీ తాతల ఆస్తి కాదు.. ఆక్రమిస్తే చూస్తూ ఊరుకునేది లేదని చాటిన హైడ్రా!
- కబ్జాల సామ్రాజ్యానికి కంచె గోడ.. అక్రమార్కుల ఆటలకు అధికారుల అడ్డుకట్ట!
- చెరువు భూములపై అక్రమార్కుల ఆశలకు గండి.. సర్వే నంబర్ 329లో హైడ్రా పంజా!
- ఇక కబ్జాల పప్పులు ఉడకవు.. ప్రభుత్వ భూమి చుట్టూ కంచెతో హైడ్రా గట్టి హెచ్చరిక!
- కబ్జాదారులకు కొరడా.. ప్రభుత్వ భూములకు రక్షణ కవచం.. రంగంలోకి దిగిన అధికార యంత్రాంగం.!
- నిన్నటి వరకు ఆక్రమణల భయం.. నేడు హైడ్రా కంచెతో ప్రభుత్వ భూమికి భరోసా!
- చెరువులను మింగే కబ్జా కోరలకు కళ్లెం.. బఫర్‌జోన్ పరిరక్షణలో హైడ్రా దూకుడు!
- కబ్జాదారుల గుండెల్లో గుబులు.. ప్రభుత్వ భూముల రక్షణలో హైడ్రా ఉక్కుపాదం!

కుత్బుల్లాపూర్, నవంబర్ 14 (పీపుల్స్ న్యూస్)

ప్రభుత్వ భూములను కబళించాలని చూస్తున్న కబ్జాదారులకు హైడ్రా గట్టి షాక్ ఇచ్చింది. చెరువుల బఫర్‌జోన్‌లను, ప్రభుత్వ భూములను తమ సొంత ఆస్తులుగా భావిస్తూ ఆక్రమణలకు పాల్పడే అక్రమార్కులకు కంటిమీద కునుకు లేకుండా చేసేలా అధికారులు క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 329లో చింతల్ చెరువు బఫర్‌జోన్, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం కంచె ఏర్పాటు చేశారు. హైడ్రా సీఐ పరశురామ్ నేతృత్వంలో





కుత్బుల్లాపూర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కలీమ్ ఆధ్వర్యంలో రెవెన్యూ, ఇరిగేషన్, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా, చెరువు బఫర్‌జోన్ పరిధిలో అక్రమ ఆక్రమణలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో కంచె ఏర్పాటు చేయడం ద్వారా అధికారులు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు.

కబ్జాదారుల ఆటలకు ఇక అడ్డుకట్ట!

చెరువుల భూములు, ప్రభుత్వ ఆస్తులపై కన్నేసే అక్రమార్కులకు ఈ చర్యలు గట్టి హెచ్చరికగా నిలుస్తున్నాయి. ప్రభుత్వ భూములను ఆక్రమించి ఆస్తులుగా మార్చుకోవాలనే ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయాలంటే కేవలం నోటీసులు, హెచ్చరికలతో సరిపోదని, క్షేత్రస్థాయిలో భూములను రక్షించాల్సిన అవసరం ఉందని ఈ చర్యలు చాటిచెబుతున్నాయి.

చెరువుల రక్షణే లక్ష్యం.. ప్రభుత్వ భూముల పరిరక్షణే ధ్యేయం!

చింతల్ చెరువు బఫర్‌జోన్ పరిధిలో భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమణలకు అవకాశం లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు. కంచె ఏర్పాటు చేసినంత మాత్రాన బాధ్యత ముగిసిపోకుండా, ఏర్పాటు చేసిన కంచెను తొలగించే ప్రయత్నాలు జరిగినా, మళ్లీ ఆక్రమణలకు యత్నించినా తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తులు.. చెరువులు భవిష్యత్తు తరాలకు జీవనాధారాలు. వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉంది. గాజులరామారం సర్వే నంబర్ 329లో చేపట్టిన ఈ చర్యలు ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో మరింత దూకుడు పెరగాలనే ఆశలను రేకెత్తిస్తున్నాయి.



ఒకే వేదికపైకి ట్రంప్, జిన్‌పింగ్, పుతిన్- వచ్చే వారం చైనాలో చరిత్రాత్మక త్రైపాక్షిక భేటీ!



అమెరికా: అంతర్జాతీయ రాజకీయాల్లో ఒక అరుదైన, చరిత్రాత్మక ఘట్టానికి రంగం సిద్ధమైంది. చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్, అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వచ్చే వారం చైనాలోని షెన్‌జెన్ నగరంలో ముఖాముఖి సమావేశం కానున్నారు. ఆసియా పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్) సదస్సు సందర్భంగా ఈ ముగ్గురు అగ్రనేతలు చరిత్రాత్మక త్రైపాక్షిక భేటీ నిర్వహించనున్నట్లు అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ అధికారికంగా ప్రకటించింది. ప్రపంచంలోని మూడు అగ్రరాజ్యాల అధినేతలు ఇలా ఒకే వేదికపై త్రైపాక్షిక చర్చలు జరపడం అంతర్జాతీయ దౌత్య చరిత్రలోనే అత్యంత కీలక పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు. సదస్సు వివరాలు, చర్చకు రానున్న ముఖ్యాంశాలివేనవంబర్ 18-19 తేదీల్లో చైనా వేదికగా 33వ అపెక్ ఆర్థిక నేతల సదస్సు జరగనుంది. ఇందులో 21 సభ్య దేశాల అధినేతలు పాల్గొననుండగా, ఈ సదస్సు సందర్భంగానే ట్రంప్, పుతిన్, జిన్‌పింగ్ మధ్య ప్రత్యేక భేటీ జరగనుంది. ఈ అత్యున్నత స్థాయి సమావేశంలో ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు/సంఘర్షణలు, కృత్రిమ మేధస్సు, అణ్వాయుధాల తగ్గింపు వంటి పలు కీలక అంతర్జాతీయ అంశాలపై నేతలు చర్చించనున్నారు. అమెరికా- రష్యామధ్య ఉన్న కీలకమైన న్యూ స్టార్ట్ (చీవఇ ూూూ=) అణ్వాయుధ నియంత్రణ ఒప్పందం గత ఫిబ్రవరిలో ముగిసింది. దీంతో ప్రపంచంలోని రెండు అతిపెద్ద అణ్వస్త్ర దేశాలపై ఎలాంటి చట్టపరమైన పరిమితులు లేకపోవడంతో ప్రపంచ ఆయుధ నియంత్రణ భవిష్యత్తుపై ఆందోళనలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో అగ్రనేతల మధ్య జరగనున్న అణ్వాయుధాల తగ్గింపు చర్చలకు అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. అయితే అణ్వాయుధాల వ్యాప్తి అత్యంత ప్రమాదకరమని భావిస్తున్న ట్రంప్, వాటి తగ్గింపు గురించి ప్రధానంగా చర్చిస్తారని వైట్ హౌస్ ప్రతినిధి ఒలీవియా వేల్స్ తెలిపారు. ఇదే సమయంలో అణ్వాయుధ వ్యవస్థల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) వినియోగాన్ని నియంత్రించే అంశంపైనా ఈ భేటీలో చర్చ జరిగే అవకాశం ఉందని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పేర్కొంది. దీని అజెండా, ప్రోటోకాల్ ఖరారు కోసం 3 దేశాలు కొన్ని వారాలుగా చర్చలు జరుపుతున్నాయి.

ఇరాన్ అంశంపైనా చర్చ! ఇరాన్ పరిణామాలు కూడా ఇక్కడ చర్చకు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇరాన్‌కు చైనా అతిపెద్ద వాణిజ్య భాగస్వామి కావడంతో పాటు ముడి చమురును అత్యధికంగా కొనుగోలు చేస్తోంది. ఇదిలా ఉండగా ఇక్కడ త్రైమాక్షిక సమావేశంలో ఉక్రెయిన్ యుద్ధం గురించి ప్రస్తావన ఉండబోదని సమాచారం. ఈ అంశంపై రష్యాతో అమెరికా మరో మార్గంలో చర్చలు జరుపుతోందని అమెరికా సీనియర్ అధికారి ఒకరు స్పష్టం చేశారు. 2022 ఫిబ్రవరిలో రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేసినప్పటి నుంచి పలు పాశ్చాత్య దేశాల ఆంక్షలు అమల్లో ఉన్నప్పటికీ, రష్యాకు చైనా అతిపెద్ద ఆర్థిక భాగస్వామిగా మారిందిమరోవైపు ఈ పర్యటనలో ట్రంప్- పుతిన్ మధ్య ప్రత్యేకంగా ద్వైపాక్షిక భేటీ ఏం లేదని, ఉత్తర కొరియాతోనూ చర్చలు జరిపే ప్రణాళిక లేదని వైట్ హౌస్ తెలిపింది. అయితే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ట్రంప్ గురువారం రోజు ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని స్పష్టం చేసింది. ఇందులో భాగంగా రెండు రోజుల అపెక్ సదస్సు కోసం ట్రంప్ బుధవారం రాత్రే షెన్‌జెన్ చేరుకుంటారని పేర్కొంది. 2025లో ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత వీరిద్దరూ భేటీ కానుండటం ఇది నాలుగోసారికాగా, ఈ ఏడాదిలోనే మూడోసారి. ఈ సంవత్సరం మే నెలలో ట్రంప్ బీజింగ్‌లో పర్యటించగా, సెప్టెంబరులో వాషింగ్టన్‌లో జిన్‌పింగ్‌కు ఆహ్వానం పలికారు. అయినప్పటికీ ఈ రెండు దేశాల మధ్య వాణిజ్య వివాదాలు, ఏఐ రంగంలో పోటీ, తైవాన్ ఉద్రిక్తతలపై విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ అపెక్ కూటమిలో ఆస్ట్రేలియా, కెనడా, బ్రూనై, చైనా, హాంకాంగ్, చిలీ, సౌత్ కొరియా, ఇండోనేసియా, జపాన్, న్యూజిలాండ్, మలేసియా, మెక్సికో, పెరూ, ఫిలిప్పీన్స్, పపువా న్యూ గినియా, సింగపూర్, రష్యా, థాయ్‌లాండ్, చైనీస్ తైపీ, వియత్నాం, అమెరికా ఇలా 21 సభ్య దేశాలు ఉన్నాయి. అయితే భారత్ సహా ఇతర ఏ దక్షిణాసియా దేశానికి ఇందులో భాగస్వామ్యం లేదా సభ్యత్వం కానీ లేదు.

ఇద్దరు విద్యార్థులకు ఒకే ఆధార్ నంబర్- ఇబ్బంది పడుతున్న స్టూడెంట్స్

భారత పౌరులకు ప్రత్యేక గుర్తింపునిచ్చేందుకు రూపొందించిన 'ఆధార్' వ్యవస్థలో అరుదైన ఘటన వెలుగులోకి వచ్చింది. వేర్వేరు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు ఒకే ఆధార్ నంబర్ కేటాయించబడటం గమనార్హం. ఈ సాంకేతిక తప్పిదం కారణంగా ఆ ఇద్దరు విద్యార్థులు గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదు. అసలు ఏం జరిగింది? ఛత్తీస్‌గఢ్?లోని ఖైరాఘర్-ఛుయిఖదాన్-గండై జిల్లా పరిధిలోని టోలాగావ్ గ్రామానికి చెందిన ధనేశ్వర్ సాహూ కుమారుడు జతిన్ సాహూ ప్రస్తుతం 11వ తరగతి చదువుతున్నాడు. అయితే, ఇటీవల కాలంలో అతనికి అందాల్సిన ప్రభుత్వ స్కాలర్‌షిప్ నిలిచిపోవడంతో కుటుంబ సభ్యులు ఆరా తీశారు. హరియాణా అంబాలా ప్రాంతానికి చెందిన మరో జతిన్ అనే విద్యార్థికి, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన జతిన్‌కు కేటాయించిన ఆధార్ నంబర్ ఒకటే అని తేలింది. ఇద్దరి పేర్లు, పుట్టిన తేదీలు ఒకేలా ఉండటంతో పాటు, వారిద్దరికీ ఒకే నంబర్‌తో కూడిన డిజిటల్ గుర్తింపు కార్డు జారీ కావడంతో ఈ గందరగోళం తలెత్తినట్లు తేలింది. నాలుగేళ్లుగా ఇబ్బందులు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన జతిన్ సాహూ కుటుంబం ఈ సమస్యను పరిష్కరించుకోవడానికి గత నాలుగు సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం గత నాలుగేళ్లుగా ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థి తండ్రి ధనేశ్వర్ సాహూ కన్నీటి పర్యంతమయ్యారు."ఒకే రకమైన ఆధార్ ఉండటం వల్ల మాకు చాలా ఇబ్బంది అవుతోంది. దీనిని సరిదిద్దించుకోవడానికి మేము గత నాలుగు సంవత్సరాలుగా సీఎస్సీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాము. కానీ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. నేను ఒకసారి రాయ్‌పూర్‌లో ఆధార్ కార్డును సరిచేయించాను. కానీ ఆ తర్వాత హర్యానాకు చెందిన అబ్బాయి తన ఆధార్‌ను అప్‌డేట్ చేయించుకున్నాడు. దీనితో మళ్లీ ఆధార్‌లో హరియాణా అబ్బాయి వేలిముద్రే కనిపించడం మొదలైంది."--- ధనేశ్వర్ సాహూ, జతిన్ తండ్రితన కొడుకు జతిన్ బ్యాంక్ ఖాతాకు ఆధార్‌ను అనుసంధానించాలని చూస్తే బయోమెట్రిక్ తీసుకోవడం లేదని ధనేశ్వర్ సాహూ తెలిపారు. హర్యానాకు చెందిన మరో కుర్రాడు తన ఆధార్‌ను అప్‌డేట్ చేయించుకున్నందు వల్ల ఇక్కడ తన కొడుకు వేలిముద్రలు పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పాఠశాల నుంచి రావాల్సిన విద్యార్థి స్కాలర్‌షిప్ పూర్తిగా నిలిచిపోయిందని చెప్పారు. కేవలం స్కాలర్‌షిప్ మాత్రమే కాకుండా, మా కుటుంబానికి రావాల్సిన రేషన్ సరుకులు పొందడంలోనూ, కొత్త సిమ్ కార్డులు తీసుకోవడంలోనూ తీవ్ర అడ్డంకులు ఎదురవుతున్నాయని వాపోయారు. హరియాణా విద్యార్థిది కూడా అదే వ్యథఛత్తీస్‌గఢ్ విద్యార్థి ఒక్కడే కాకుండా, హరియాణాలోని అంబాలాలో నివసిస్తున్న మరో జతిన్ కూడా సరిగ్గా ఇదే రకమైన సమస్యను ఎదుర్కొంటున్నాడు. రెండు వైపుల కుటుంబాలు ఫోన్లలో మాట్లాడుకుని తమ గోడును వెళ్లబోసుకున్నాయి. హరియాణాలోని విద్యార్థి తండ్రి కూడా ఈ సమస్యపై స్పందించారు. 'ఈ సమస్యను పరిష్కరించడానికి నేను కూడా నా వంతు ప్రయత్నం చేస్తాను, మీరూ సాయం చేయండి' అని కోరినట్లు ధనేశ్వర్ తెలిపారు. ఈ ఉదంతం స్థానిక మీడియా ద్వారా వెలుగులోకి రావడంతో ఖైరాఘర్ జిల్లా యంత్రాంగం స్పందించింది. అదనపు కలెక్టర్ సురేంద్ర ఠాకూర్ ఈ ఘటనపై మాట్లాడుతూ, బాధితులు నేరుగా తమను సంప్రదించి రాతపూర్వక దరఖాస్తు అందజేస్తే, దానిని వెంటనే భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ప్రాంతీయ కార్యాలయానికి సిఫారసు చేస్తామని తెలిపారు. "ఆధార్ నమోదు లేదా అప్‌డేట్ చేసే సమయంలో ఏదైనా సాఫ్ట్‌వేర్ లేదా సాంకేతిక లోపం జరిగి ఉండవచ్చు. ఇలాంటి క్లిష్టమైన సమస్యల పరిష్కారం కేవలం యూఐడీఏఐ ప్రధాన కార్యాలయం స్థాయిలోనే సాధ్యమవుతుంది. బాధితులకు త్వరలోనే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం" అని చెప్పారు.

పట్టణాల్లోనూ పని దొరకట్లేదు - దయనీయంగా 'అడ్డా' కూలీల పరిస్థితి

హైదరాబాద్:: రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులు వారివి. తెల్లవారుజామునే సద్దికట్టుకుని పని కోసం అడ్డా బాట పట్టడం, ఎవరైనా పిలుస్తారేమోనని ఆశగా ఎదురు చూడటం, చివరకు పని దొరక్క నిరాశగా ఇంటికెళ్లడం! ఇదీ మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో కూలీల దైనందిన పోరాటం. ఎల్?నినో ప్రభావం, వర్షాభావం కారణంగా గ్రామాల్లో పనులు కరవయ్యాయి. ఉపాధి వెతుక్కుంటూ పట్టణాలకు వస్తున్నా, అక్కడా అదే దుస్థితి నెలకొంది. వర్షాభావంతో పంటలు పండకఎల్‌నినో దెబ్బకు గ్రామాల్లో పనులు కరవయ్యాయి. వర్షాభావంతో పంటలు సరిగా పండక పనుల జాడలేదు. ఉపాధి కోసం నిత్యం వందలాది మంది పట్టణాలకు వెళ్తున్నా, అక్కడ సైతం ఉపాధి కష్టంగానే ఉంటోంది. పనుల కోసం అడ్డా వద్దకు పెద్దఎత్తున ఇతర రాష్ట్రాల నుంచి సైతం కూలీలు రావడంతో స్థానికులకు ఉపాధి కరవైంది. పదిలో ఒక్కరిద్దరికే పనిమహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు సమీప గ్రామాల నుంచి పెద్దఎత్తున కూలీలు పని కోసం వస్తారు. భవన నిర్మాణ పనులు, ఇళ్లు, పరిశ్రమల క్లీనింగ్ పనులకు గుత్తేదారులు, యజమానులు వచ్చి వారిని పనికి తీసుకెళుంటారు. బిహార్ కూలీలతో పాటు ఇతర జిల్లాల నుంచి సైతం కూలీలు పెద్ద మొత్తంలో వస్తుండటంతో పదిలో ఒక్కరిద్దరికే పని దొరుకుతోంది. మిగతా వాళ్లు మధ్యాహ్నం వరకు ఎదురుచూసి తిరిగి ఇంటికెళ్లాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."ఉదయం 7.30, 8 గంటల సమయంలో వస్తాం.



12 గంటల వరకు ఉంటూ పనిచ్చే వారి కోసం ఎదురు చూస్తాం. పనులు దొరికితే వెళతాం, లేదంటే ఇంటికి పోతాం. నాట్లు వేయడానికి, పత్తి తీసేందుకు ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి సైతం వస్తున్నారు. వారంతా పనుల కోసం దూర ప్రాంతాల నుంచి రావటంతో మాకు పనులు దొరకడం లేదు." - స్థానిక కూలీలువారంలో 3 రోజులు పని దొరకడమే గగనంసొంత ఇల్లు, వ్యవసాయం లేక కేవలం కూలీ మీదనే ఆధారపడిన ఎంతో మంది పరిస్థితి దయనీయంగా ఉందంటున్నారు. పెరుగుతున్న నిత్యావసరాలతో పాటు ఇంటి కిరాయిలు కట్టేందుకు అవస్థలు పడుతున్నామంటున్నారు. వారంలో 2, 3 రోజులు పని దొరకడమే గగనం అవుతోందంటున్నారు. ఉపాధి తగ్గిపోవడంతో తక్కువ కూలీ ఇచ్చినా వెళ్లాల్సిన పరిస్థితి వస్తోందని ఆవేదన వెలిబుచ్చుతున్నారు. మరో పక్క యజమానులు ఒక్క కూలీ కోసం వస్తే 10 మంది చుట్టుముడుతున్నారని అంటున్నారు. ఎక్కువ మందిలో ఎవరిని పిలవాలో తెలియని అయోమయ పరిస్థితి ఉంటోందంటున్నారు.' 'మాకు పనులు లభించడం లేదు. ఇంటి అద్దె చెల్లించేందుకు సైతం ఇబ్బందిగా ఉంది. పని చేస్తేనే మాకు కడుపు నిండుతుంది. ఈ ఏడాది పంటలు పండలేదు. మా ఊర్లో పనులుంటే అక్కడే చేసుకునే వాళ్లం. ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలి" - కూలీలుఆర్థిక భరోసా కరవుకార్మికుల జీవితాల్లో కనీస ఆర్థిక భరోసా కరవవుతోంది. ప్రభుత్వం స్పందించి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపాలని, అడ్డా కూలీలను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

హార్దిక్‌తో జట్టుకు మరింత సమతూకం



అర్ష్‌దీప్‌ను వదులుకోవడం కష్టమైన నిర్ణయం.. పంజాబ్ కింగ్స్ సహ యజమాని మోహిత్ బర్మన్

న్యూఢిల్లీ, నవంబర్ 14: ఐపీఎల్-2027 సీజన్‌కు ముందు ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ మధ్య జరిగిన కీలక ఆటగాళ్ల మార్పిడిపై పంజాబ్ కింగ్స్ సహ యజమాని మోహిత్ బర్మన్ స్పందించారు. హార్దిక్ పాండ్యాను జట్టులోకి తీసుకోవడం వల్ల మరింత సమతూకం ఏర్పడిందని తెలిపారు. బ్యాటింగ్, బౌలింగ్‌తో పాటు నాయకత్వ లక్షణాలు కలిగిన హార్దిక్ జట్టుకు ఎంతో ఉపయోగపడతాడని పేర్కొన్నారు. హార్దిక్ ప్రపంచంలోని అత్యుత్తమ ఆల్‌రౌండర్లలో ఒకరని, ఒత్తిడిలోనూ మ్యాచ్ ఫలితాన్ని మార్చగల సామర్థ్యం ఉందని బర్మన్ అన్నారు. 2025లో ఫైనల్‌కు చేరిన పంజాబ్ కింగ్స్ ఈసారి టైటిల్ సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో హార్దిక్ ఆడటంపై ఎలాంటి సమస్య లేదన్నారు. ఇద్దరు అనుభవజ్ఞులైన క్రికెటర్లు జట్టులో ఉండటం అదనపు బలమని అభిప్రాయపడ్డారు. మరోవైపు అర్ష్‌దీప్ సింగ్‌ను వదులుకోవడం చాలా కష్టమైన నిర్ణయమని బర్మన్ వెల్లడించారు. గత ఎనిమిది సీజన్లుగా పంజాబ్‌కు సేవలందించిన అర్ష్‌దీప్ అభిమానులకు ఎంతో ఇష్టమైన ఆటగాడని, అయితే జట్టు విజయాల కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవని వివరించారు. హార్దిక్ పాండ్యా రూ. 18 కోట్ల ఒప్పందంతో పంజాబ్ కింగ్స్‌కు మారగా, అర్ష్‌దీప్ సింగ్ అదే మొత్తంతో ముంబై ఇండియన్స్‌కు చేరాడు.

బుమ్రా బౌలింగ్‌ను ఎదుర్కోవడమే అసలైన సవాల్!



ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో బుమ్రా ఒకరు.. న్యూజిలాండ్ బ్యాటర్ విల్ యంగ్

మౌంట్ మాంగనూయి, నవంబర్ 14: భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను ఎదుర్కోవడం తమకు అతిపెద్ద సవాల్‌గా నిలుస్తుందని న్యూజిలాండ్ బ్యాటర్ విల్ యంగ్ అన్నారు. భారత్‌తో జరగనున్న రెండు టెస్టుల సిరీస్‌లో బుమ్రా తిరిగి జట్టులోకి రావడం తమకు కఠిన పరీక్షేనని పేర్కొన్నారు. అయితే తమ జట్టులోనూ అద్భుతమైన బౌలర్లు ఉన్నారని, భారత బ్యాటర్లకు కూడా గట్టి సవాల్ విసురుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 19 నుంచి ప్రారంభం కానున్న టెస్టు సిరీస్‌కు బుమ్రా అందుబాటులో ఉండటం భారత జట్టుకు పెద్ద బలమని యంగ్ అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో బుమ్రా ఒకరని, అతడి బౌలింగ్‌లో ప్రత్యేకమైన సవాళ్లు ఎదురవుతాయని తెలిపారు. మోకాలి గాయం కారణంగా ఆగస్టులో శ్రీలంక పర్యటనకు దూరమైన బుమ్రా తిరిగి రావడం భారత బౌలింగ్‌ను మరింత పటిష్టం చేస్తుందన్నారు. 2024లో భారత్‌లో జరిగిన టెస్టు సిరీస్‌లో న్యూజిలాండ్ 3-0తో విజయం సాధించిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఆ సిరీస్ ఇప్పుడు గతమని, స్వదేశంలో జరిగే పోరు పూర్తిగా భిన్నంగా ఉంటుందని యంగ్ పేర్కొన్నారు. అప్పటి విజయం తమ జట్టు ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని చెప్పారు. శ్రీలంక చేతిలో 2-0తో ఓటమి తర్వాత భారత్‌పై ప్రత్యేక వ్యూహాలతో బరిలోకి దిగి విజయం సాధించామని గుర్తుచేశారు. న్యూజిలాండ్‌లోని వెల్లింగ్టన్, క్రైస్ట్‌చర్చ్ మైదానాల్లో జరిగే టెస్టుల్లో వాతావరణ పరిస్థితులు, గాలి ప్రభావం కీలకంగా మారతాయని తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా ఆటగాళ్లు తమ నైపుణ్యాలను ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు. మరోవైపు భారత వన్డే బౌలింగ్ విభాగాన్ని కూడా యంగ్ ప్రశంసించారు. అర్ష్‌దీప్ సింగ్ రెండు వైపులా బంతిని స్వింగ్ చేయగలడని, ఆకిబ్ నబీ కూడా మంచి ప్రతిభ చూపిస్తున్నాడని అన్నారు. అన్షుల్ కాంబోజ్, బ్రార్‌ల బౌలింగ్‌లోనూ ప్రత్యేకత ఉందని పేర్కొన్నారు. భారత్ బౌలింగ్ విభాగం సమతూకంగా ఉందని కొనియాడారు. వచ్చే ఏడాది జరిగే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించేందుకు ఇరు జట్లకూ ఈ సిరీస్ కీలకం కానుంది. దీంతో భారత్-న్యూజిలాండ్ మధ్య జరిగే రెండు టెస్టుల పోరు ఆసక్తికరంగా మారనుంది.

ఆఖరి బంతి వరకు ఉత్కంఠ.. భారత్‌దే పైచేయి!



పాకిస్థాన్‌పై ఒక్క వికెట్ తేడాతో సంచలన విజయం.. అండర్-19 ఆసియా కప్ టైటిల్ కైవసం

దుబాయ్, నవంబర్ 14: అండర్-19 ఆసియా కప్ ఫైనల్‌లో యువ భారత్ అద్భుత పోరాట పటిమను ప్రదర్శించింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఒక్క వికెట్ తేడాతో విజయం సాధించి ఆసియా ఛాంపియన్‌గా నిలిచింది. భారీ లక్ష్య ఛేదనలో ఒక దశలో ఓటమి అంచున నిలిచిన భారత జట్టును చివరి వికెట్‌కు ముందు వచ్చిన బ్యాటర్ల పోరాటం విజయతీరాలకు చేర్చింది. చివరి ఓవర్లలో నరాలు తెగే ఉత్కంఠ మధ్య సాగిన ఈ మ్యాచ్ క్రికెట్ అభిమానులకు అనలైన మజాను అందించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 336 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఆ జట్టు బ్యాటర్లు భారత బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఉస్మాన్ ఖాన్ అద్భుత సెంచరీతో జట్టుకు భారీ స్కోరు అందించగా, అబ్దుల్ 80 పరుగులు, యూసఫ్ 63 పరుగులతో రాణించారు. వీరి భాగస్వామ్యాలతో పాకిస్థాన్ భారీ లక్ష్యాన్ని భారత్ ముందుంచింది. భారత బౌలర్లు ఆరంభంలో వికెట్లు తీసినా, పాకిస్థాన్ బ్యాటర్ల దూకుడును పూర్తిగా అడ్డుకోలేకపోయారు. భారత బౌలర్లలో కావ్య పటేల్ నాలుగు వికెట్లు పడగొట్టి ఆకట్టుకోగా, చిగురుపాటి వెంకట మూడు వికెట్లు సాధించాడు. అర్జున్ రాజ్‌పుత్ ఒక వికెట్ తీశాడు. 337 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టుకు ఓపెనర్లు మంచి ఆరంభాన్ని అందించారు. లక్ష్య రాజేష్, ఆర్యవీర్ సెహ్వాగ్ ఆచితూచి ఆడుతూనే స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. ఆర్యవీర్ సెహ్వాగ్ 58 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అయితే అతడు ఔటైన తర్వాత భారత జట్టుపై ఒత్తిడి పెరిగింది. పాకిస్థాన్ బౌలర్లు వరుసగా వికెట్లు తీస్తూ మ్యాచ్‌పై పట్టు సాధించే ప్రయత్నం చేశారు. మరోవైపు లక్ష్య రాజేష్ మాత్రం బాధ్యతాయుతంగా ఆడుతూ జట్టును లక్ష్యం దిశగా నడిపించాడు. అతడు 80 పరుగులు చేసి కీలక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. అన్వయ్ ద్రావిడ్ 19 పరుగులు చేసి సహకారం అందించాడు. అయితే మధ్యలో వరుస వికెట్లు కోల్పోవడంతో భారత జట్టు విజయంపై అనుమానాలు నెలకొన్నాయి. భారీ లక్ష్యం కావడంతో ప్రతి పరుగూ కీలకంగా మారింది. పాకిస్థాన్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేస్తూ భారత బ్యాటర్లను ఒత్తిడిలోకి నెట్టారు. వికెట్లు పడుతున్నప్పటికీ భారత యువ ఆటగాళ్లు పోరాటం ఆపలేదు. చివరి దశలో మ్యాచ్ పూర్తిగా పాకిస్థాన్ వైపు మొగ్గుతున్నట్లు కనిపించింది. ఈ సమయంలో మనల్ చౌహాన్, మోహిత్ ఉల్వా క్రీజులో నిలిచి అసాధారణ పోరాటాన్ని ప్రదర్శించారు. మనల్ చౌహాన్ కేవలం 32 బంతుల్లో 47 పరుగులు చేసి భారత విజయానికి బలమైన పునాది వేశాడు. మరోవైపు మోహిత్ ఉల్వా 26 బంతుల్లోనే 49 పరుగులతో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. వీరిద్దరూ పాకిస్థాన్ బౌలింగ్‌ను ధైర్యంగా ఎదుర్కొంటూ బౌండరీలు, సిక్సర్లతో పరుగుల వేగాన్ని పెంచారు. ముఖ్యంగా చివరి ఓవర్లలో ఒత్తిడిని అధిగమించి ఆడిన తీరు అద్భుతం. వీరిద్దరూ కలిసి కేవలం 35 బంతుల్లో 57 పరుగులు జోడించడంతో భారత విజయావకాశాలు మళ్లీ మెరుగుపడ్డాయి. చివరి క్షణాల్లో ఒక్కో పరుగు కోసం ఇరు జట్లు తీవ్రంగా పోరాడాయి. పాకిస్థాన్ ఆటగాళ్లు విజయంపై ఆశతో బౌలింగ్ చేయగా, భారత బ్యాటర్లు మాత్రం ఏమాత్రం వెనుకడుగు వేయలేదు. చివరకు ఒక్క వికెట్ తేడాతో భారత్ లక్ష్యాన్ని అందుకుని చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. ఈ గెలుపుతో యువ భారత జట్టు ఆసియా కప్‌ను సగర్వంగా కైవసం చేసుకుంది. ఈ విజయం భారత యువ క్రికెటర్ల ప్రతిభకు, ఒత్తిడిలోనూ పోరాడే సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచింది. ముఖ్యంగా లక్ష్య ఛేదనలో విఫలమవుతుందనుకున్న దశ నుంచి జట్టును విజయతీరాలకు చేర్చిన మనల్ చౌహాన్, మోహిత్ ఉల్వా ప్రదర్శన ప్రత్యేకంగా నిలిచింది. అలాగే లక్ష్య రాజేష్, ఆర్యవీర్ సెహ్వాగ్ కీలక సమయంలో అందించిన పరుగులు కూడా విజయానికి దోహదపడ్డాయి. భారత్-పాకిస్థాన్ మ్యాచ్ అంటేనే అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. అలాంటి చిరకాల ప్రత్యర్థుల మధ్య జరిగిన ఫైనల్ చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగడం ఈ విజయానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. యువ ఆటగాళ్లు చూపిన పట్టుదల, సమష్టి కృషి భారత క్రికెట్ భవిష్యత్తుపై ఆశలు పెంచుతోంది. ఒక్క వికెట్ తేడాతో సాధించిన ఈ విజయం యువ భారత్‌కు చిరస్మరణీయ విజయంగా నిలిచిపోనుంది.



టెస్టు జట్టులో గుర్నూర్‌కు చోటు.. కుల్దీప్‌కు విశ్రాంతి!

హైదరాబాద్: న్యూజిలాండ్‌తో జరగనున్న రెండు టెస్టుల సిరీస్‌కు ముందు భారత జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. యువ పేసర్ గుర్నూర్ బ్రార్‌కు సెలక్టర్లు అవకాశం కల్పించారు. మరోవైపు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను టెస్టు జట్టు నుంచి విడుదల చేశారు. ఈ విషయాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) శనివారం వెల్లడించింది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న గుర్నూర్ బ్రార్ ఇకపై టెస్టు జట్టుతో చేరనున్నాడు. దీంతో ఆదివారం జరగనున్న చివరి వన్డేకు అతడు అందుబాటులో ఉండడు. నవంబర్ 19 నుంచి వెల్లింగ్టన్‌లో ప్రారంభమయ్యే తొలి టెస్టు కోసం నేరుగా జట్టుతో కలవనున్నాడు. మరోవైపు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు దేశవాళీ క్రికెట్‌లో ఆడేందుకు బీసీసీఐ అనుమతించింది. ఉత్తరప్రదేశ్ జట్టు తరపున ఆడేందుకు వీలుగా అతడిని టెస్టు జట్టు నుంచి విడుదల చేసింది. ఇప్పటికే వికెట్ కీపర్ రిషభ్ పంత్ టెస్టు జట్టుతో చేరాడు. భారత టెస్టు జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, అన్షుల్ కాంబోజ్, జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, సాయి సుదర్శన్, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, మహమ్మద్ సిరాజ్, గుర్నూర్ బ్రార్. న్యూజిలాండ్ పర్యటనలో భాగంగా భారత్ రెండు టెస్టు మ్యాచ్‌లు ఆడనుంది. తొలి టెస్టు నవంబర్ 19న వెల్లింగ్టన్‌లో ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో గుర్నూర్ బ్రార్‌కు లభించిన అవకాశాన్ని అతడు ఎలా సద్వినియోగం చేసుకుంటాడన్నది ఆసక్తికరంగా మారింది.

పాక్‌తో ఫైనల్లో ఆర్యవీర్ మెరుపులు.. అర్ధ సెంచరీ



హైదరాబాద్: అండర్-19 ఆసియా కప్ ఫైనల్‌లో భారత యువ ఓపెనర్ ఆర్యవీర్ సెహ్వాగ్ అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నాడు. పాకిస్థాన్‌తో జరుగుతున్న కీలక పోరులో భారత జట్టు లక్ష్య ఛేదనలో నిలకడగా రాణిస్తోంది. 17 ఓవర్లు ముగిసే సమయానికి భారత్ ఒక వికెట్ నష్టానికి 98 పరుగులు చేసింది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఆర్యవీర్ 58 పరుగులు చేసి ఔటయ్యాడు. మరోవైపు లక్ష్య రాజేష్ 37 పరుగులతో క్రీజులో నిలిచి జట్టుకు అండగా నిలిచాడు. వీరిద్దరూ కలిసి 100 బంతుల్లో 88 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆర్యవీర్ వికెట్ కోల్పోయినప్పటికీ లక్ష్య ఛేదనలో భారత్ మంచి స్థితిలో కొనసాగుతోంది. అంతకుముందు టాస్ గెలిచిన పాకిస్థాన్ తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత 50 ఓవర్లలో 337 పరుగులు చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత బ్యాటర్లు ఆచితూచి ఆడుతూ పరుగులు రాబడుతున్నారు. ఆర్యవీర్ అర్ధ సెంచరీతో భారత్‌కు శుభారంభం లభించింది. ఈ ఉత్కంఠ భరిత ఫైనల్లో భారత యువ జట్టు విజయం సాధించి ఆసియా కప్‌ను కైవసం చేసుకుంటుందా అన్నది ఆసక్తికరంగా మారింది.

ఇసుక కాగితంతో గీతలు వేరుగా తెలుస్తాయి: వసీం అక్రమ్



క్రీడలు: 2018లో ఆస్ట్రేలియా క్రికెట్‌లో సంచలనం సృష్టించిన బాల్ ట్యాంపరింగ్ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ వ్యవహారంపై ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ చేసిన వ్యాఖ్యలపై పాకిస్థాన్ మాజీ దిగ్గజ బౌలర్ వసీం అక్రమ్ స్పందించాడు. బంతిని పరిశీలించే అనుభవం ఉన్న బౌలర్‌కు సహజంగా ఏర్పడే గీతలకు, ఇసుక కాగితంతో గీసిన గీతలకు మధ్య తేడా వెంటనే తెలుస్తుందని అభిప్రాయపడ్డాడు. **బంతిపై గీతలను గుర్తించడం కష్టం కాదు** పాట్ కమిన్స్ తనకు ఇసుక కాగితంతో బంతిని దెబ్బతీసే విషయం తెలియదని చెప్పడంపై అక్రమ్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. బౌలర్‌గా బంతిని ఎప్పటికప్పుడు పరిశీలించడం, దాని ఒకవైపు మెరుపును కాపాడుకోవడం చాలా ముఖ్యమని తెలిపాడు. ఐదో ఓవర్‌లో అయినా, పదో ఓవర్‌లో అయినా, 50వ ఓవర్‌లో అయినా బంతిపై వచ్చే మార్పులను బౌలర్లు గమనిస్తారని పేర్కొన్నాడు. బంతి నేలకు తగలడం వల్ల ఏర్పడే గీతలకు, ఇసుక కాగితంతో రుద్దడం వల్ల ఏర్పడే గీతలకు స్పష్టమైన తేడా ఉంటుందని వివరించాడు. ఈ వివాదంలో తాను ఎవరి పక్షానా మాట్లాడటం లేదని అక్రమ్ స్పష్టం చేశాడు. కమిన్స్ తనకు మంచి స్నేహితుడని, గొప్ప క్రికెటర్ అని పేర్కొంటూనే, అనుభవజ్ఞుడైన బౌలర్‌గా బంతిని చూస్తే ఏదైనా అసాధారణంగా జరిగిందా లేదా గుర్తించగలనని చెప్పాడు. ఆస్ట్రేలియా క్రికెట్ నిజాయితీకి పేరొందిందని, ఈ వివాదం ఆ దేశ క్రికెట్ ప్రతిష్ఠపై ప్రభావం చూపుతోందని అభిప్రాయపడ్డాడు. **మళ్లీ తెరపైకి 2018 వివాదం** దక్షిణాఫ్రికాతో కేప్‌టౌన్‌లో జరిగిన టెస్టు మ్యాచ్ సందర్భంగా 2018లో బంతిని ఇసుక కాగితంతో రుద్దుతూ కెమెరాలకు చిక్కిన కామెరూన్ బాన్‌క్రాఫ్ట్ ఘటన అప్పట్లో ప్రపంచ క్రికెట్‌ను కుదిపేసింది. ఈ వ్యవహారంలో అప్పటి కెప్టెన్ స్టీవ్ స్మిత్, డేవిడ్ వార్నర్, బాన్‌క్రాఫ్ట్‌లపై క్రికెట్ ఆస్ట్రేలియా చర్యలు తీసుకుంది. తాజాగా ఉస్మాన్ ఖవాజా తన ఆత్మకథలో ఈ ఘటనపై చేసిన వ్యాఖ్యలతో వివాదం మళ్లీ మొదలైంది. జట్టులోని పలువురికి ఈ వ్యవహారం గురించి ముందే తెలుసని ఖవాజా పేర్కొన్నట్లు వార్తలు వచ్చాయి. అయితే పాట్ కమిన్స్ ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించాడు. తనకు ఇసుక కాగితంతో బంతిని దెబ్బతీసే విషయం తెలియదని, అలాంటి కుట్రలో తాను భాగస్వామిని కాదని స్పష్టం చేశాడు. ఈ నేపథ్యంలో వసీం అక్రమ్ వ్యాఖ్యలు క్రికెట్ వర్గాల్లో మరోసారి చర్చకు దారితీశాయి.

డబుల్ సక్సెస్‌తో దిల్ రాజు..

పవన్‌తో మరో సినిమాపై కీలక ప్రకటన?



ప్రముఖ నిర్మాత దిల్ రాజు ప్రస్తుతం రెట్టింపు ఉత్సాహంతో ఉన్నట్లు తెలిపారు. తాను పంపిణీ చేసిన రెండు సినిమాలు ఘనవిజయం సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తన నిర్మాణ సంస్థ నుంచి రాబోయే చిత్రాల వివరాలను వెల్లడించాడు.తెలుగు రాష్ట్రాల్లో తాము పంపిణీ చేసిన రణబీర్ కపూర్ 'రామాయణం' చిత్రం ఇప్పటికే రూ. 1000 కోట్ల వసూళ్ల మార్కును అధిగమించిందని, లాంగ్ రన్‌లో రూ. 2000 కోట్ల నెట్ సాధించే అవకాశం ఉందని దిల్ రాజు అంచనా వేశారు. అలాగే నైజాం ఏరియాలో విడుదల చేసిన సూర్య నటించిన 'సీన్' చిత్రం కూడా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుందని, తక్కువ బడ్జెట్‌లోనూ బలమైన కథాంశంతో విజయం సాధించవచ్చని ఈ సినిమా నిరూపించిందని పేర్కొన్నాడు. ఈ రెండు విజయాలు తనకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయని ఆయన తెలిపాడు.

ఈ సందర్భంగా తన కొత్త ప్రాజెక్టుల వివరాలను ఆయన వెల్లడించాడు. రవితేజతో రూపొందించనున్న చిత్రానికి 'వీరాధి వీరులంట' అనే టైటిల్ ఖరారు చేశామని, ఫిబ్రవరి నుంచి చిత్రీకరణ ప్రారంభం కానుందని పేర్కొన్నాడు. సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ హీరోగా పరిచయమవుతున్న 'ఎల్లమ్మ'తో పాటు విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న 'రౌడీ జనార్దన' చిత్రాలను వచ్చే వేసవిలో విడుదల చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపాడు.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో మరో సినిమా చేసే అంశంపై చర్చలు జరిగినట్లు తెలిపాడు. కథ, దర్శకుడు ఖరారయ్యాక పూర్తి వివరాలతో అధికారిక ప్రకటన ఉంటుందని స్పష్టం చేశాడు. అలాగే, దర్శకుడు అనిల్ రావిపూడితో 2028 సంక్రాంతి కానుకగా ఒక సినిమాను విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించాడు. వీటితో పాటు హిందీలో అక్షయ్ కుమార్, సల్మాన్ ఖాన్‌లతో తాను నిర్మిస్తున్న చిత్రాల విడుదల తేదీలను కూడా ఈ సందర్భంగా ఆయన ప్రకటించాడు.

'దాదా' ధమాకా మొదలైంది..

దుమ్మురేపుతున్న బాలయ్య, నర్గీస్ ఫక్రి పబ్ సాంగ్



నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా, దర్శకుడు గోపీచంద్ మలినేని రూపొందిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'దాదా'. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తొలి పాటను విడుదల చేశారు. 'దాదా ధమాకా' పేరుతో వచ్చిన ఈ పల్సేటింగ్ సాంగ్ అభిమానులను ఉర్రూతలూగిస్తోంది.

ఈ పాట బాలయ్య అభిమానులకు ఫుల్ మీల్స్ లాంటి ట్రీట్ అందిస్తోంది. వైబ్రెంట్ పబ్ బ్యాక్‌డ్రాప్‌లో బాలకృష్ణ, బాలీవుడ్ అందాల భామ నర్గీస్ ఫక్రిపై ఈ పాటను చిత్రీకరించారు. బాలయ్య, గోపీచంద్ మలినేని ఇద్దరితోనూ సూపర్ హిట్ ఆల్బమ్స్ ఇచ్చిన సంగీత దర్శకుడు ఎస్. తమన్, ఈ సినిమాకు కూడా తనదైన శైలిలో అదిరిపోయే ఎనర్జిటిక్ డ్యాన్స్ నంబర్‌ను అందించాడు. రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం పాటకు మరింత ఉత్సాహాన్నిచ్చింది. ఈ పాటలో విశేషమేమిటంటే, గాయని రజని శ్రీ పూర్ణిమతో పాటు బాలకృష్ణ స్వయంగా కొంత భాగం ఆలపించి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు.

విజువల్స్ పరంగా కూడా ఈ పాట ఆకట్టుకుంటోంది. శేఖర్ వీజే మాస్టర్ తన కొరియోగ్రఫీతో బాలయ్య మార్క్ స్టెప్పులను స్టైలిష్‌గా డిజైన్ చేశారు. సన్ గ్లాసెస్, సిగార్‌తో బాలయ్య పార్టీ అవతార్‌లో కనిపించగా, నర్గీస్ ఫక్రి తన గ్లామర్‌తో స్క్రీన్‌పై మెరిశారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ, ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రమిది. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇందులో మనోజ్ మంచు, కాజల్ అగర్వాల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఇటీవల గాయం కారణంగా శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకున్న బాలకృష్ణ, మళ్లీ షూటింగ్‌లో చేరినట్లు చిత్ర యూనిట్ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం సినిమా చిత్రీకరణ చివరి దశకు చేరుకుంది. అరవింద్ ఎస్ కశ్యప్ సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్, సాయి మాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు

చిరుకు కథ చెప్పిన త్రివిక్రమ్..

డీవీవీ బ్యానర్‌లో భారీ ప్రాజెక్ట్!



మెగాస్టార్ చిరంజీవి, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతోందనే వార్తలు టాలీవుడ్‌లో జోరుగా చక్కర్లు కొడుతున్నాయి. వీరిద్దరి కలయికలో సినిమా కోసం మెగా అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఆసక్తికరమైన చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని సమాచారం.

ఫిల్మ్ నగర్ వర్గాల ప్రకారం.. ఇటీవల త్రివిక్రమ్ శ్రీనివాస్ మెగాస్టార్ చిరంజీవిని కలిసి ఓ ఆసక్తికరమైన కథాంశాన్ని వినిపించారు. ఈ స్టోరీ లైన్ చిరంజీవిని బాగా ఆకట్టుకుందని, పూర్తి స్క్రిప్ట్‌ను సిద్ధం చేయమని ఆయన త్రివిక్రమ్‌కు సూచించినట్లు చెబుతున్నారు. నిర్మాత డీవీవీ దానయ్య ఈ కాంబినేషన్‌ను సెట్ చేసేందుకు చురుగ్గా ప్రయత్నిస్తున్నారని, గతంలో త్రివిక్రమ్‌తో ఉన్న కమిట్‌మెంట్ మేరకు ఈ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించాలని చూస్తున్నారని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది.గతంలో చిరంజీవి నటించిన 'జై చిరంజీవ' చిత్రానికి త్రివిక్రమ్ కథ, మాటలు అందించారు. కానీ, ఆయన దర్శకత్వంలో మెగాస్టార్ నటించలేదు. అయితే, పవన్ కల్యాణ్, అల్లు అర్జున్ వంటి ఇతర మెగా హీరోలతో త్రివిక్రమ్ బ్లాక్‌బస్టర్ హిట్స్ ఇచ్చారు. దీంతో చిరంజీవిని త్రివిక్రమ్ డైరెక్ట్ చేస్తే చూడాలని అభిమానులు దశాబ్దాలుగా ఆశిస్తున్నారు.ప్రస్తుతం త్రివిక్రమ్ తన తదుపరి ప్రాజెక్ట్‌పై దృష్టి సారించారు. జూనియర్ ఎన్టీఆర్‌తో 'గాడ్ ఆఫ్ వార్' అనే వర్కింగ్ టైటిల్‌తో ఓ భారీ మైథలాజికల్ సినిమాను తెరకెక్కించే పనుల్లో ఆయన బిజీగా ఉన్నారు. ఇటీవల ఎన్టీఆర్, కల్యాణ్ రామ్, నిర్మాత రాధాకృష్ణతో కలిసి త్రివిక్రమ్ దిగిన ఫొటో బయటకు రావడంతో ఆ ప్రాజెక్ట్ పక్కాగా పట్టాలెక్కుతోందని స్పష్టమైంది. మరోవైపు చిరంజీవి 'కాకా' అనే తన తదుపరి చిత్రం షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ సినిమాను సంక్రాంతికి విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ సినిమా పూర్తయిన తర్వాతే చిరంజీవితో ప్రాజెక్ట్ పట్టాలెక్కించాలని [illegible] చేస్తున్నారు. [illegible] ఉంది.

పెళ్లి పీటలు ఎక్కబోతున్న 'గద్దలకొండ గణేష్' ఫేమ్ మిర్నాళిని రవి



'గద్దలకొండ గణేష్' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన యువ నటి మిర్నాళిని రవి త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నారు. తన చిరకాల మిత్రుడు, పరంపొరుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మహావిష్ణుతో ఆమె కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో పెళ్లికి ముందు తన స్నేహితులతో కలిసి ఆమె బ్యాచ్‌లర్ పార్టీని గ్రాండ్‌గా ఎంజాయ్ చేశారు.

ఈ వేడుకకు సంబంధించిన ప్రత్యేక వీడియోను మిర్నాళిని స్వయంగా తన సోషల్ మీడియా ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో అభిమానులు, నెటిజన్లు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మిర్నాళిని రవి, మహావిష్ణు మధ్య గత 7 ఏళ్లుగా మంచి స్నేహం ఉంది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారడంతో, పెద్దల అంగీకారంతో ఈ ఏడాది ఆగస్టులో వీరి నిశ్చితార్థం అధికారికంగా జరిగింది. మహావిష్ణు ఆధ్యాత్మిక గురువుగా, ప్రముఖ వక్తగా గుర్తింపు పొందారు. వీరి వివాహ వేదిక, కచ్చితమైన తేదీపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పెళ్లి తర్వాత ఆమె నటనకు దూరమవుతారనే ప్రచారం జరుగుతున్నప్పటికీ, దీనిపై మిర్నాళిని నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.



న్యూ ఇయర్ కానుకగా 'వింటారా సరదాగా'



యంగ్ హీరో అశోక్ గల్లా, శ్రీ గౌరీ ప్రియ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఎఱూూ వింటారా సరదాగా' విడుదల తేదీ ఖరారైంది. నూతన సంవత్సర కానుకగా 2027 జనవరి 1న ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ప్రేమ, స్నేహం, వినోదం మేళవింపుగా రూపొందుతున్న ఈ చిత్రం యువతను విశేషంగా ఆకట్టుకుంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఉద్భవ్ రఘు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా పూర్తిగా అమెరికా నేపథ్యంలో సాగుతుంది. ఉన్నత ఆశయాలతో విదేశాలకు వెళ్లిన తెలుగు విద్యార్థుల జీవితాలు, వారి జీవనశైలి, ఎదురయ్యే సవాళ్లు, స్నేహాలు, ప్రేమ ప్రయాణాల చుట్టూ ఈ కథనం నడుస్తుంది. విద్యార్థి దశలోని సరదా క్షణాలతో పాటు అనుకోని పరిస్థితులను హాస్యభరితంగా, ఆసక్తికరంగా దర్శకుడు తెరపై ఆవిష్కరించినట్లు తెలుస్తోంది.ఈ చిత్రంలో రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్, సత్య, వైవా హర్ష, గుండు సుదర్శన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ ఎస్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకంపై సాయి సౌజన్య సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'అనగా అనగా అమెరికా', 'చింగారి' పాటలు శ్రోతల నుంచి మంచి ఆదరణ పొందాయి. సంజిత్ హెగ్డే పాడిన పాట అమెరికా ప్రయాణంలోని ఉత్సాహాన్ని ప్రతిబింబించగా, సిద్ శ్రీరామ్, లిప్సిక ఆలపించిన పాట ప్రేమలోని అనుభూతులను చక్కగా పలికించింది. ఇప్పటికే విడుదలైన రెండు టీజర్లు, హీరోహీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ సినిమాపై సానుకూల బజ్‌ను ఏర్పరిచాయి. 2027 నూతన సంవత్సరాన్ని పూర్తి స్థాయి వినోదంతో ప్రారంభించేందుకు ఈ చిత్రం సిద్ధమవుతోంది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com